# క్రీస్తునందు మనమెవరము?

ఆషిష్ రాయ్‌చూర్

# విషయ సూచిక


**1. క్రీస్తులో మన ఐక్యతను గ్రహించుట** 1

1.1. మనము క్రీస్తు నందున్నాము 1
1.2. మనము క్రీస్తులోనికి ఎలా ప్రవేశించాము? 2
1.3. క్రీస్తు నందుండుట అనగా అర్థమేమిటి? 3
1.4. క్రీస్తు నందుండుట వలన కలిగెడి పరిణామములు 4
1.5. ఈ సత్యము మీ జీవితాన్ని ఎలా మార్చగలదు? 5

**2. ఒక నూతన సృష్టి** 7

2.1. మనమింతకు ముందు ఏమి కామో ఇప్పుడు అది అయ్యాము 7
2.2. మనము మన ఆత్మలో నూతన జీవులమయ్యాము–అంతేగాని మన మనస్సు లేక శరీరంలో కాదు 8
2.3. మనము దేవుని స్వరూపములోనికి ఆయన పోలికలోనికి నూతన సృష్టిగా అయ్యాము 9
2.4. మన అంతరంగమందున్న ఈ నవీన పురుషుడు జ్ఞానమందు తప్పక నూతన పరచబడవలెను 10
2.5. పాతవి గతియించెను 11

**3. నిరపరాధులుగా మరియు నీతిమంతులుగా తీర్చబడినవారము** 12

3.1. ఆయన కృపచే నిరపరాధులుగా తీర్చబడ్డాము 12

3.2. విశ్వాసము ద్వారా నిరపరాధులుగా తీర్చబడ్డాము 13
3.3. విశ్వాసము వలన నీతిమంతులముగా చేయబడ్డాము 14

**4. కడుగబడి మరియు పరిశుద్ధ పరచబడితిమి** 17

4.1. క్రీస్తునందు మీరు ఏర్పరచబడిన వారు 17
4.2. పరిశుద్ధులు ఒక్కసారియే పరిశుద్ధపరచబడిరి 18
4.3. పరిశుద్ధత—అనుదినము కొనసాగు ప్రక్రియ 19

| | | |
|---|---|---|
| **5.** | **ఆశీర్వదించబడ్డాము, ఐశ్వర్యవంతులమయ్యాము మరియు విజయులమయ్యాము** | 22 |
| 5.1. | ఆశీర్వదించబడుట | 22 |
| 5.2. | ఐశ్వర్యవంతులమగుట | 23 |
| 5.3. | విజయులమగుట | 23 |
| **6.** | **క్రీస్తుతో గుర్తించబడుట — సిలువవేయబడుట, పాతిపెట్టబడుట, లేపబడుట, కూర్చుండుట** | 25 |
| 6.1. | క్రీస్తుతో పాటు సిలువ వేయబడుట—శరీరము యొక్క పాపము నాశనము చేయబడెను | 27 |
| 6.2. | క్రీస్తుతో పాటు పాతిపెట్టబడుట—పాత జీవితం నుండి ప్రత్యేకించబడెను | 28 |
| 6.3. | మరణము నుండి క్రీస్తుతో పాటు జీవింపచేయబడుట—నూతన జీవం అనుగ్రహింపబడెను | 29 |
| 6.4. | క్రీస్తుతో పాటు పరలోకములోనికి లేపబడుట ప్రస్తుత యుగము/ లోకము నుండి ప్రత్యేకింపబడెను | 29 |
| 6.5. | క్రీస్తుతో పాటు కూర్చుండపెట్టబడుట—యేలుటకు మరియు 'పరిపాలించుటకు' మనకు స్థానమివ్వబడెను | 30 |
| **7.** | **విమోచింపబడితిమి** | 31 |
| 7.1. | మనము దేనినుండి విమోచింపబడ్డాము? | 32 |
| 7.2. | దేవుని కొరకు సమకూర్చబడ్డాము | 34 |
| 7.3. | క్రీస్తే మన విమోచన | 34 |
| **8.** | **స్వతంత్రులముగా చేయబడ్డాము** | 35 |
| 8.1. | ధర్మశాస్త్ర సంబంధమైన దాస్యము నుండి స్వతంత్రత | 35 |
| 8.2. | బలహీనమైన మరియు నిష్ప్రయోజనమైన సంప్రదాయాల నుండి స్వతంత్రత | 36 |
| 8.3. | మనుష్యులు చేసిన ఆజ్ఞలు మరియు పద్ధతుల నుండి స్వతంత్రత | 36 |
| 8.4. | మీ స్వాతంత్ర్యము నందు స్థిరముగా నిలువబడుడి | 37 |
| 8.5. | మీ స్వాతంత్ర్యమును దుర్వినియోగ పరచకుడి | 37 |
| 8.6. | మీ స్వాతంత్ర్యమును జ్ఞానపూర్వకముగా వినియోగించుడి | 38 |

| | | |
|---|---|---|
| **9.** | **ఆయన శరీరము యొక్క భాగము** | 41 |
| 9.1. | ఆయన శరీరమందు ఒక్కటిగా ఉన్నాము | 41 |
| 9.2. | ఏ మాత్రమును భేధములేదు | 41 |
| 9.3. | పరస్పర ఆధారపడుట | 42 |
| 9.4. | మనము సామూహికముగా క్రీస్తును కనపరుస్తాము | 43 |
| 9.5. | దేవుని నివాస స్థలముగా మనమందరము కలసి కట్టబడుచున్నాము | 43 |
| 9.6. | స్థానిక సంఘములు క్రీస్తునందున్నవి | 44 |
| **10.** | **ఆయన యందున్న మన స్వాస్థ్యము** | 45 |
| 10.1. | దేవుని పిల్లలము | 45 |
| 10.2. | జీవమును గూర్చిన వాగ్ధానము | 45 |
| 10.3. | క్రీస్తు తోడి వారసులము | 46 |
| 10.4. | క్రీస్తు నందున్న దేవుని ప్రేమ | 46 |
| 10.5. | ఆత్మచేత ముద్రించబడితిమి | 47 |
| 10.6. | క్రీస్తునందు భద్రపరచబడితిమి | 47 |
| 10.7. | ఆయన యందు స్థిరపరచబడితిమి | 47 |
| 10.8. | నిత్య సంకల్పము నందు భాగమైతిమి | 48 |
| 10.9. | దేవుని జ్ఞానము | 48 |
| 10.10. | దేవుని యొక్క సర్వసంపూర్ణత | 48 |
| 10.11. | వాగ్ధానములన్నీ అవును అన్నట్లుగా నున్నవి | 49 |
| 10.12. | ఇక కఠిన మనస్సు లేదు | 50 |
| 10.13. | క్రీస్తునందు సరళత | 50 |
| 10.14. | 'అబ్రహాము' నిబంధన యొక్క స్వాస్థ్యకుదు(వారసుదు) | 51 |
| 10.15. | బలపరచు కృప | 51 |
| 10.16. | పునరుత్థానము | 52 |
| **11.** | **క్రీస్తునందు ;జీవితాన్ని జీవించుట** | 53 |
| 11.1. | ఆయన యందు నడచుకొనుడి | 54 |
| 11.2. | ఆయన యందు వేరుపారిన వారై యుండుడి | 56 |
| 11.3. | ఆయన యందు యింటివలె కట్టబడుడి | 56 |
| 11.4. | ఆయన యందు నిలిచియుండుడి | 57 |
| 11.5. | ఆయన యందు నీవు కలిగియున్న ప్రతి శ్రేష్టమైన వరమును గుర్తించుము | 59 |
| **క్రీస్తునందు నా స్వంత రూపం** | | 60 |

# 1
# క్రీస్తుతో మన ఐక్యతను గ్రహించుట

## 1.1. మనము క్రీస్తునందున్నాము:

యోహాను 14:18-20

**కొంతకాలమైన తరువాత లోకము మరి నన్ను ఎన్నడును చూడదు. అయితే మీరు నన్ను చూతురు. నేను జీవించుచున్నాను. గనుక మీరును జీవింతురు. నేను నా తండ్రి యందును, మీరు నా యందును, నేను మీ యందును ఉన్నామని ఆ దినమున మీరెరుగుదురు.**

యేసుతో తాము కలిగియున్న ఐక్యతను గూర్చి శిష్యులు గ్రహించే ఒక సమయము వచ్చునని ప్రభువైన యేసు ముందుగానే చెప్పెను. దేవుడు దీనిని గూర్చి అపోస్తలుడైన పౌలు మరియు క్రొత్త నిబంధనను వ్రాసిన వారి ద్వారా సంఘానికి అధికముగా బయలుపరచెను. పత్రికలంతటా క్రీస్తునందు మనమెవరము అను ప్రత్యక్షత మనకు తెలుపబడుటను చూస్తాము.

యోహాను 15:1-5

**నేను నిజమైన ద్రాక్షవల్లిని, నా తండ్రి వ్యవసాయకుడు. నాలో ఫలింపని ప్రతి తీగెను ఆయన తీసి పారవేయును, ఫలించు ప్రతి తీగె మరి ఎక్కువగా ఫలింపవలెనని దానిలోని పనికిరాని తీగెలను తీసివేయును. నేను మీతో చెప్పిన మాటనుబట్టి మీరిప్పుడు పవిత్రులై ఉన్నారు. నాయందు నిలిచియుండుడి, మీయందు నేనును నిలిచియుందును. తీగె ద్రాక్షవల్లిలో నిలిచి యుంటేనే గాని తనంతట తానే యేలాగు ఫలింపదో, ఆలాగే నాయందు నిలిచి యుంటేనే కాని మీరును ఫలింపరు. ద్రాక్షవల్లిని నేను, తీగెలు మీరు. ఎవడు నాయందు నిలిచియుండునో నేను ఎవనియందు నిలిచియుందునో వాడు బహుగా ఫలించును; నాకు వేరుగా ఉండి మీరేమియు చేయలేరు.**

ప్రభువు తన ప్రజలతో కలిగియున్న సంబంధము తెలియజేయుటకై ద్రాక్షవల్లి మరియు దాని తీగెలను సోదాహరణముగా వినియోగించెను.

- మనము ఆయనకు 'జతచేయబడ్డాము'
- ఆయన యందేమున్నదో మనయందును అదే యున్నది
- మనము ద్రాక్షవల్లిలో ఫలాలు ఫలించే భాగమైయున్నాము—మనము క్రీస్తు

జీవాన్ని ప్రత్యక్షపరుస్తాము.

2కొరింథీ 5:17

**కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి; పాతవి గతియించెను, ఇదిగో క్రొత్తవాయెను;**

నూతన కెయినోస్ (గ్రీకు) = వినియోగింపబడనిది, తాజాయైనది, స్వభావం, నాణ్యత మరియు పరిమళంలో క్రొత్తదనాన్ని కలిగినదని భావం.

## 1.2. మనము క్రీస్తులోనికి ఎలా ప్రవేశించాము ?

1కొరింథీ 1 : 30-31

**అయితే ఆయన మూలముగా మీరు క్రీస్తు యేసునందున్నారు... దేవుని మూలముగా ఆయన మనకు జ్ఞానమును, నీతియు, పరిశుద్ధతయు, విమోచనమునాయెను.**

ఈ వచనం సంపూర్తిగా దైవిక సంకల్పము, దైవిక క్రియయై యున్నది. దీనినంతటిని దేవుడు చేసెను. మనము దీనిని సంపాదించుకొనలేదు, అర్హత లేక యోగ్యత ద్వారా మనము దీనిని పొందుకొనలేదు. మనము దీనిని యోచించలేదు కూడా. పరలోకమందించే ఏకైక రక్షణ మార్గమైన యేసుక్రీస్తుపై ఎవరు విశ్వాసము ఉంచుదురో వారు దైవిక శక్తితో క్రీస్తుయేసులోనికి తీసుకు రాబడుదురని దేవుడు నిర్ణయించెను. మనము క్రీస్తుయేసునందు ఉన్నాము. ఇది వర్తమాన కాలములో నున్న వాస్తవం. ఇది ఒక ఆత్మీయ సత్యం.

ఎఫెసీ 2:10

**మరియు వాటియందు మనము నడుచుకొనవలెనని దేవుడు ముందుగా సిద్ధపరచిన సత్క్రియలు చేయుటకై, మనము క్రీస్తుయేసు నందు సృష్టింపబడిన వారమై ఆయన చేసిన పనియై యున్నాము.**

దేవుడు మనల్ని క్రీస్తులోనికి తెచ్చినప్పుడు దేవుని సృజనాత్మక శక్తి క్రియా శక్తిగా అయ్యెను. మరియు దేవుని క్రియా శక్తిచే మనము క్రీస్తుతో ఐక్యత లోనికి తీసుకొని రాబడ్డాము.

- మనమింతకు మునుపు ఏమి కామో ఇప్పుడు అదియైతిమి.
- ఏమైతే ఉనికిలో ఉండెడి కాదో అది ఇప్పుడు ఉనికిలోనికి వచ్చెను.

- దేవుడు 'ప్రాచీన పురుషుడైన' నన్ను తీసుకొని క్రీస్తులో పెట్టలేదు. దానికి బదులు, ఆయన నన్నొక నూతన సృష్టిగా చేసి నన్ను క్రీస్తునందుంచాడు. నేను క్రీస్తుయేసు లోనికి వచ్చినప్పుడు — నేనొక నూతన సృష్టినయ్యాను — నేనొక క్రొత్త వ్యక్తి నయ్యాను.

1 కొరింథీ 12:13

**ఏలాగనగా, యూదులమైనను, గ్రీసు దేశస్థులమైనను, దాసులమైనను, స్వతంత్రులమైనను మనమందరము ఒక్క శరీరములోనికి ఒక్క ఆత్మయందే బాప్తిస్మము పొందితిమి. మనమందరము ఒక్క ఆత్మను పానము చేసిన వారమైతిమి.**

మనము "తిరిగి జన్మించినప్పుడు" "మనము ఆత్మ ద్వారా జన్మించాము" "యేసు ఇట్లనెను—ఒకడు నీటి మూలముగాను ఆత్మ మూలముగాను జన్మించితేనేగాని దేవుని రాజ్యములో ప్రవేశింపలేడని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాను" (యోహాను 3:5). మన క్రొత్త జన్మ సమయంలో మనల్ని పునఃరుత్పత్తి చేసి లేక నూతన సృష్టిగా చేసి, అంతట మనల్ని క్రీస్తు శరీరములోనికి చేర్చి, మరియు మనల్ని క్రీస్తుతో ఐక్యతలోనికి తీసుకు వచ్చిన వ్యక్తి పరిశుద్ధాత్ముడు.

## 1.3. క్రీస్తు నందుండుట అనగా అర్థమేమి?

1కొరింథీ 6:17

**అటువలె ప్రభువుతో కలిసికొనువాడు ఆయనతో ఏకాత్మయై యున్నాడు.**

దీని అర్థమేమనగా క్రీస్తుతో మన ఐక్యత ఒక ఆత్మీయ ఐక్యతయై యున్నది. మన ఆత్మలు ఆయనతో ఐక్యపరచబడినవి. అందును బట్టి క్రీస్తుతో మన ఐక్యత యొక్క ప్రభావము మన ఆత్మలో నుండి బయటకు పనిచేస్తూ మన ప్రాణము మరియు శరీరములను ప్రభావితం చేస్తుంది.

భార్య భర్తల యొక్క శారీరక ఐక్యత మరియు క్రీస్తుతో మన ఆత్మీయ ఐక్యతల మధ్య ఒక సమాంతరత చిత్రీకరించబడింది (1కొరింథీ 6:17). భార్యభర్తల యొక్క ఐక్యత అనునది వారిరువురిలో ఏ ఒక్కరి ఉనికిని కనుమరుగుచేయుట లేదు లేక వారేవిధముగాను తమ వ్యక్తిగత స్థానాన్ని కోల్పోవుట లేదు. దానికి బదులుగా, పవిత్రమైన రీతిలో క్రింది విధానాలలో వారి ఐక్యత సోదోహరణముగా చూపించబడింది.

- వారు ఒకరినొకరు ప్రతిబింబించుచున్నారు గనుక వారు ఒకే నామాన్ని కలిగియుంటారు.

- తీసుకొనిన నిర్ణయాలు, సాధించిన లక్ష్యాలు మరియు మిగిలిన అంశాలలో—జీవితంలో ఏకత్వము, సామరస్యత ఉంటుంది.
- లక్ష్యాలు, ఉద్దేశ్యాలు మరియు భావాలలో పరస్పర పాలిపంపులు ఉంటాయి. ఒకరిని ఏది ప్రభావితం చేస్తుందో అది మిగిలిన మరియొకరిని కూడా ప్రభావితం చేస్తుంది.
- పరస్పర ప్రోత్సాహబలం ఉంటుంది—ఒకరి బలహీనత మరియొకరి బలములో కనుమరుగైపోతుంది.
- ఒకరికి చెందినవన్నీ మరి యొకరి కూడా చెందును-వారు తోడి వారసులు
- బాహ్య వ్యక్తులెవరికీ తెలియని ఓ లోతైన అనుబంధము, అన్యోన్యత మరియు సహవాసము ఉంటుంది.

పై ప్రతీ అంశము ప్రభువైన యేసుతో మనము కలిగియున్న ఐక్యతను నిర్వచిస్తుంది మరియు ఐక్యత యొక్క గుణశీలమును వ్యక్తపరుస్తుంది-ఆత్మలో ఆయనతో మన ఏకత్వమును కనపరుస్తుంది.

## 1.4. క్రీస్తు నందుండుట వలన కలిగెడి పరిణామములు

### 1.4.1. ఒక క్రొత్త గుర్తింపు

2 కొరింథీ 5:17

**కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి, పాతవి గతియించెను; ఇదిగో క్రొత్తవాయెను.**

(ఎ) మనమొకప్పుడు పాపులము, కాని ఇప్పుడు క్రీస్తునందు పరిశుద్ధులం.
(బి) మనమొకప్పుడు అపరాధులం, కాని ఇప్పుడు క్రీస్తునందు నిరపరాధులం.
(సి) మనమొకప్పుడు అవినీతిమంతులము, కాని మనమిప్పుడు క్రీస్తునందు దేవుని నీతియై ఉన్నాము.
(డి) మనమింతకు ముందు ఆత్మీయ దృష్ట్యా ఏలా ఉండెడి వారమో, ఇకపై అట్టి రీతిగా ఉండము.

ఇంకా ఎన్నో విషయాలున్నాయి... (ఈ పుస్తకంలో తరువాత వచ్చే అధ్యాయాలలో మనము ఈ అంశాలను వివరంగా అధ్యయనం చేద్దాం).

దీని అర్థమేమనగా మన స్వంత రూపాన్ని గూర్చిన విషయంలో—మనల్ని గూర్చి మనము ఆలోచించే మరియు మాట్లాడే విధానంలో మార్పు అవసరం. ఇతరులు

మనల్ని చూసే విధానానికి లేక మనల్ని మనం చూసుకొనుటకు అలవాటు పడిన విధానమునకు బదులుగా—దేవుడు మనల్ని క్రీస్తునందు చూసే విధానమును బట్టి మనము ఆలోచించాలి మరియు అట్టి రీతిగా మాట్లాడాలి.

## 1.5. ఈ సత్యము మీ జీవితాన్ని ఎలా మార్చగలదు?

### 1.5.1. ఇది మీ స్వరూపాన్ని మార్చివేస్తుంది

మీరు క్రీస్తునందు ఎవరైయున్నారో నిజముగా అట్టి రీతిగా నున్నారు. ఇతరులు మిమ్మును చూసే విధానము లేక మనల్ని మనం చూసుకొనుటకు అలవాటు పడిన విధానముకు బదులుగా–దేవుడు మనల్ని క్రీస్తునందు చూసే విధముగా మనల్ని గూర్చి ఆలోచించాలి మరియు మాట్లాడాలి.

### 1.5.2. ఇది మీరు దేవునితో కలిగియుండే సంబంధమును మార్చును

దేవునితో మీ సంబంధము, దేవునితో మీ అనుదిన సహవాసము, దేవుని సన్నిధిలోనికి మీ ప్రవేశము అనునవి మీరు చేయు పనులపై ఆధారపడి లేవు. ఇదంతా క్రీస్తునందు మీరెవరై యున్నారను సత్యముపై ఆధారపడి యున్నది.

### 1.5.3. ఇది మీరు మీ జీవితంలోని సవాళ్లను మరియు సమస్యలను ఎదుర్కొనే విధానమును మార్చును.

క్రీస్తు మీయందున్నాడు, మీరు క్రీస్తునందున్నారు మరియు మీరు విజయం పొందెదరు. దేవుడు మరియు మీరు ఇద్దరు కలిసి గొప్ప ఆధిక్యమై యున్నారు.

### 1.5.4. ఇది మీ జీవిన శైలిని మార్చును.

మీ జీవితంలోని పాపమును జయించుటకు ఇది సహాయపడుతుంది. “మీరు కృపకే గాని ధర్మశాస్త్రమునకు లోనైనవారు కారు గనుక పాపము మీ మీద ప్రభుత్వము చేయదు” (రోమా 6:14). ఇకపై పాపమునకు మీమీద అధికారము లేదు. మీరు పాపమునకు బంధీలుగా ఉండనవసరం లేదు.

### 1.5.5. ఇది మీరు దురాత్మలను మరియు దురాత్మ శక్తులను ఎదుర్కొనే విధానమును ఇది మార్చును.

మీరు క్రీస్తునందున్నారని మీరు గ్రహించినప్పుడు మీరు గొప్ప ధైర్యముతో దురాత్మలను మరియు దురాత్మ శక్తులను ఎదుర్కొనగలరు.

**1.5.6. ఇది ప్రజలతో మీరు కలిగియుండే సంబంధ విధానమును మార్చును.**

మీరొక వ్యక్తిని చూసినప్పుడు అతడు స్వాభావికంగా గొప్ప వ్యక్తి కానప్పటికి అతడొక వేళ క్రీస్తు నందుండిన అతడొక సహోదరుడు. అతని విద్య లేక అర్హతలను ఆధారము చేసుకొని మీరతనితో సంబంధము కలిగి లేరు. క్రీస్తునందు అతడొక సహోదరుడు. మీరతనిని అట్టి రీతిగా చూడవలెను. అతడొక వేళ గొప్ప శక్తివంతమైన పరిచర్య కలిగియుంటే, మంచిది దేవుడు అతనిని దీవించును గాక, క్రీస్తునందు అతడు మీ సహోదరుడు. మీరు పందెపు పోటీలో లేరు, సహ నిర్మాణములోను మరియు కలిసి పనిచేయుటలో నున్నారు. మీరు క్రీస్తునందు ఒక్క శరీరముగా నున్నారు. మీరు అభద్రత భావాన్ని కలిగియుండ నవసరం లేదు. మనమందరమూ ప్రభువుతో జతపరచబడ్డాము.

# 2

# ఒక నూతన సృష్టి

2 కొరింథీ 5 : 17

**కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి, పాతవి గతియించెను, ఇదిగో క్రొత్తవాయెను.**

1 కొరింథీ 6 : 17

**అటువలె ప్రభువుతో కలిసికొనువాడు ఆయనతో ఏకాత్మయై యున్నాడు.**

యేసునందు విశ్వాసముంచు ప్రతీ వ్యక్తి క్రీస్తునందున్నాడని బైబిల్ మనకు తెలుపుచున్నది. క్రీస్తునందుండుట అనగా ఆత్మరూపేణా ఆయనతో ఒక్కటైయుండుట.

కాగా ఎవరైనను క్రీస్తునందున్న యెడల అతడు / ఆమె ఒక నూతన సృష్టి (2 కొరింథీ 5:17). నూతన సృష్టి అగుట అనగా అర్థమేమి?

## 2.1. మినమింతకు ముందు ఏమికామో ఇప్పుడు అది అయ్యాము:

ఎఫెసీ 2:10

**మరియు వాటియందు మనము నడుచుకొనవలెనని దేవుడు ముందుగా సిద్ధపరచిన సత్క్రియలు చేయుటకై, మనము క్రీస్తుయేసునందు సృష్టింపబడిన వారమై ఆయన చేసిన పనియై యున్నాము.**

మనల్ని క్రీస్తునందు ఉంచినది దేవుని శక్తియే. వేరొక మాటలో, దేవుడు క్రీస్తునందు మనల్ని నూతన సృష్టిగా చేసినప్పుడు ఆయన తన క్రియాశక్తిని విడుదల చేసెనని చెప్పవచ్చు.

మనము ఒక నూతన సృష్టి. మనమింతకు మునుపు ఏమికామో ఇప్పుడు అది అయ్యాము. “సృష్టి” అను పదము యొక్క అర్థమేమనగా, ఇంతకు ముందు ఉనికిలో లేని దానిని ఉనికిలోనికి తీసుకొని వచ్చుట.

**ఉదాహరణలు :**

ఎఫెసీ 2:1

**మీ అపరాధముల చేతను పాపముల చేతను మీరు చచ్చినవారై యుండగా ఆయన మిమ్మును క్రీస్తుతో కూడా బ్రదికించెను.**

ఎఫెసీ 2:13

**అయినను మునుపు దూరస్థులైన మీరు ఇప్పుడు క్రీస్తుయేసునందు క్రీస్తు రక్తము వలన సమీపస్థులై యున్నారు.**

ఎఫెసీ 5:8

**మీరు పూర్వమందు చీకటియై యుంటిరి, ఇప్పుడైతే ప్రభువు నందు వెలుగై యున్నారు.**

## 2.2. మనము మన ఆత్మలో నూతన జీవులమయ్యాము - అంతేకాని మన మనస్సు లేక శరీరములో కాదు.

1 థెస్స 5:23

**సమాధానకర్తయగు దేవుడే మిమ్మును సంపూర్ణముగా పరిశుద్ధ పరచును గాక. మీ ఆత్మయు, జీవమును శరీరమును మన ప్రభువైన యేసుక్రీస్తు రాకడయందు నిందారహితముగాను, సంపూర్ణముగాను ఉండునట్లు కాపాడబడును గాక.**

ప్రతి మనిషి ఆత్మ, ప్రాణము మరియు శరీరమై యున్నాడని మనకు ఈ వచనం తెలియజేస్తుంది. మనము ఆత్మలమై యున్నాం, మనకొక ప్రాణం (జీవము) ఉన్నది మరియు మనము ఒక శరీరంలో నివసిస్తున్నాం. మన ప్రాణము(జీవం)లో మన మనస్సు, భావోద్రేకాలు, చిత్తము మరియు మానసిక సామర్థ్యతలు ఇమిడి ఉన్నవి. మన శరీరము పైకప్పు వంటిది. అంతరంగమందున్న నిజమైన వ్యక్తి ఆత్మ వ్యక్తి. మన ఆత్మలయందు మనము నూతన సృష్టిగా అయ్యాము.

ఎఫెసీ 4:17-25

**కాబట్టి అన్యజనులు నడుచుకొనునట్లు మీరికమీదట నడుచుకొనవలదని ప్రభువునందు సాక్షమిచ్చుచున్నాను. వారైతే అంధకారమైన మనస్సు గలవారై, తమ హృదయ కాఠిన్యము వలన తమలోనున్న అజ్ఞానముచేత దేవుని వలన కలుగు జీవములో నుండి వేరుపరచబడినవారై, తమ మనస్సునకు కలిగిన వ్యర్థత అనుసరించి నడుచుకొనుచున్నారు. వారు సిగ్గులేనివారై ఉండి నానా విధమైన అపవిత్రతను అత్యాశతో జరిగించుటకు తమ్మును తాము కాముకత్వమునకు అప్పగించుకొనిరి. అయితే మీరు యేసును గూర్చి విని, ఆయన యందలి సత్యము ఉన్నది ఉన్నట్టుగానే ఆయన యందు ఉపదేశింపబడిన వారైన యెడల, మీరాలాగు క్రీస్తును నేర్చుకొన్నవారు కారు. కావున మునుపటి ప్రవర్తన విషయములోనైతే, మోసకరమైన దురాశల వలన చెడిపోవు మీ ప్రాచీన స్వభావమును వదలుకొని మీ చిత్తవృత్తి యందు నూతనపరచబడినవారై, నీతియు యథార్థమైన భక్తియుగలవారై, దేవుని పోలికగా సృష్టింపబడిన నవీన స్వభావమును ధరించుకొనవలెను. మనము ఒకరికొకరము అవయవములై యున్నాము. గనుక మీరు అబద్ధమాడుట మాని ప్రతివాడును తన పొరుగువానితో సత్యమే మాటలాడవలెను.**

క్రీస్తునందు మనము నూతన సృష్టియే గాని మన మనస్సులు ఇంకను నూతనపరచబడవలెను. దేవుని వాక్యము ద్వారా మార్పునొందే ప్రక్రియ ద్వారా మన మనస్సులు నూతనపరచబడవలెను. మరియు మన దేహము—మన శరీరము నియంత్రణలో పెట్టబడవలెను. మనము మన ఆత్మలలో నూతన సృష్టియైయున్నాము గాని మన మనస్సు మరియు శరీరాన్ని మన ఆత్మకు లోబడునట్లుగా ఉంచవలెను.

## 2.3. మనము దేవుని స్వరూపములోనికి మరియు పోలికలోనికిగాను నూతన సృష్టిగా అయ్యాము.

ఎఫెసీ 4 : 23, 24

**మీ చిత్తవృత్తియందు నూతనపరచబడినవారై, నీతియు యథార్థమైన భక్తియు గలవారై, దేవుని పోలికగా సృష్టింపబడిన నవీన స్వభావమును ధరించుకొనవలెను.**

దేవుడు మనుష్యులను తన స్వరూపములో చేసెనని బైబిల్ చెప్పుచున్నది (ఆది 1:27). దేవుడు తన స్వంత జీవాన్ని అతనిలోనికి ఊదెను. ఆయన తనలో ఉన్నటువంటి దానినే అతనిలో పెట్టెను. దేవుని స్వరూపము మరియు పోలికను కనుపరిచే జనులై ఉండాలన్నది ఆయన ప్రణాళికయై యుండినది. కాని పాపము వలన ఈ ప్రణాళిక చెడిపోయినది. ఏమైనప్పటికి, ఇప్పుడు క్రీస్తునందు నూతన పురుషుడు దేవుని స్వరూపములోను మరియు పోలికలోను చేయబడెను. మనము క్రీస్తుతో ఐక్యతలోనికి తీసుకు రాబడినప్పుడు, దేవుని అసలైన ఉద్దేశము నెరవేర్చబడింది మరియు సమకూర్చబడింది. మన ఆత్మ నవీన పురుషుడుగా తయారయినది.

### 2.3.1. మన 'ఆత్మ పురుషుడు' దైవిక కార్యములో ఇమడ్చబడి దేవుని స్వరూపమున సృష్టింపబడుట వలన కలిగిన ఫలితములు.

ఎ) మనము దేవుని స్వరూపముగా చేయబడితిమి గనుక, అనగా నవీన పురుషుడుగా అయిన మన ఆత్మ ఇప్పుడు దేవుని స్వభావాన్ని మరియు జీవాన్ని కలిగియుంది. మనం దేవుని జీవాన్ని మరియు స్వభావాన్ని మనలో కలిగియున్నాము.

2 పేతురు 1 : 3,4

**తన మహిమను బట్టియు, గుణాతిశయమును బట్టియు, మనలను పిలిచిన వాని గూర్చిన అనుభవజ్ఞాన మూలముగా ఆయన దైవశక్తి, జీవమునకును భక్తికిని కావలసిన వాటినన్నిటిని మనకు దయచేయుచున్నందున, దేవుని గూర్చినట్టియు మన ప్రభువైన యేసును గూర్చి నట్టియునైన అనుభవ జ్ఞానము వలన మీకు కృపయు సమాధానమును విస్తరించును గాక. ఆ మహిమ గుణాతిశయములను బట్టి ఆయన మనకు అమూల్యములను**

**అత్యధికములునైన వాగ్దానములను అనుగ్రహించి యున్నాడు. దురాశను అనుసరించుట వలన లోకమందున్న భ్రష్టత్వమును ఈ వాగ్ధానముల మూలముగా మీరు తప్పించుకొని, దేవస్వభావమునందు పాలివారగునట్లు వాటిని అనుగ్రహించెను.**

1 యోహాను 5:1

**యేసే క్రీస్తయి యున్నాడని నమ్ము ప్రతివాడును దేవుని మూలముగా పుట్టియున్నాడు. పుట్టించిన వానిని ప్రేమించు ప్రతివాడును ఆయన మూలముగా పుట్టిన వానిని ప్రేమించును.**

బి) మన అంతరంగమందున్న నూతన పురుషుని యొక్క గుణశీలములు, నీతియు మరియు నిజమైన పరిశుద్ధతయై యున్నవి. అనగా మనమిప్పుడు నీతియందును మరియు నిజమైన పరిశుద్ధత యందు నడువగల సామర్ధ్యమును మనం కలిగియున్నాం—అని ఎఫెసీ 4:24 చెప్పుచున్నది.

## 2.4. మన అంతరంగమందున్న ఈ నవీన పురుషుడు జ్ఞానమందు తప్పక నూతన పరచబడవలెను:

కొలస్సీ 3 : 9,10

**ఒకనితో ఒకడు అబద్ధమాడకుడి, ఏలయనగా ప్రాచీన స్వభావమును దాని క్రియలతో కూడా మీరు పరిత్యజించి, జ్ఞానము కలుగు నిమిత్తము దానిని సృష్టించిన వాని పోలిక చొప్పున నూతన పరచబడుచున్న నవీన స్వభావమును ధరించుకొని యున్నారు.**

మన అంతరంగమందున్న ఈ నవీన పురుషుడు జ్ఞానమందు నూతనపరచ బడుచూ ఉన్నాడు లేక సృష్టికర్త యొక్క జ్ఞానమందు ఎదుగుచూ అభివృద్ధి చెందుచున్నాడు. ఇప్పుడు నూతన సృష్టిగా అయిన మన ఆత్మ, తన సృష్టికర్త యొక్క జ్ఞానమందు అనునిత్యము ఎదగవలసిన అవసరత ఉంది.

2 పేతురు 3 : 18

**మన ప్రభువును రక్షకుడునైన యేసుక్రీస్తు అనుగ్రహించు కృపయందును జ్ఞానమందును అభివృద్ధి పొందుడి. ఆయనకు ఇప్పుడును యుగాంత దినము వరకును మహిమ కలుగును గాక ఆమెన్.**

ఎఫెసీ 4 : 13

**పరిశుద్ధులు సంపూర్ణులగునట్లు క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకును, పరిచర్య ధర్మము జరుగుటకును, ఆయన కొందరిని అపొస్తలులనుగాను, కొందరిని ప్రవక్తలనుగాను, కొందరిని సువార్తికులనుగాను, కొందరిని కాపరులనుగాను ఉపదేశకులనుగాను నియమించెను.**

## 2.5. పాతవి గతియించెను:

2 కొరింథీ 5 : 17

**కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి, పాతవి గతియించెను, ఇదిగో క్రొత్తవాయెను.**

రోమా 6:6

**ఏమనగా మనమికను పాపమునకు దాసులము కాకుండుటకు పాపశరీరము నిరర్థకమగునట్లు, మన ప్రాచీన స్వభావము ఆయనతో కూడా సిలువవేయబడెనని యెరుగుదము.**

"ప్రాచీన పురుషుడు" పాప స్వభావముకు లేక మనలో నివసించు చుండిన పాపముకు చిహ్నము. ఇది అంతమొందించబడినది గనుక మనమిక మీదట పాపముకు దాసులము కాము. మనము పాపముకు లోబడనవసరం లేదు.

### <u>అన్వయించు కొనుట</u>

మీ గతాన్ని బట్టి మీ జీవితాన్ని పరిమితం చేయవద్దు, ఎందుకంటే మీరు మీ ఆత్మలో ఇంతకు ముందు ఏమికారో ఇప్పుడు అలా చేయబడ్డారు. మీ ఆత్మలో దేవుని జీవం లేక దేవుని శక్తి, గుప్తమైయున్న సామర్థ్యమై యున్నది. దేవుడు మీ ఆత్మలో ఏమి పెట్టాడో అది మీ మనస్సు మరియు శరీరమును ఏలుటకు అవకాశమిచ్చిన యెడల అప్పుడు మీ అనుదిన జీవితంలో అంతరంగమందున్న నవీన పురుషుడు బయటకు కనపరచబడును.

# 3
# నిరపరాధులుగా మరియు నీతిమంతులుగా తీర్చబడిన వారము

1 కొరింథీ 6 : 9-11

**అన్యాయస్థులు దేవుని రాజ్యమునకు వారసులు కానేరరని మీకు తెలియదా? మోసపోకుడి, జారులైనను, విగ్రహారాధికులైనను వ్యభిచారులైనను, ఆడంగితనము గలవారైనను, పురుష సంయోగులైనను, దొంగలైనను, లోభులైనను, త్రాగుబోతులైనను, దూషకులైనను, దోచుకొనువారైనను దేవుని రాజ్యమునకు వారసులు కానేరరు. మీలో కొందరు అట్టివారై యుంటిరి గాని, ప్రభువైన యేసుక్రీస్తు నామమును మన దేవుని ఆత్మయందును మీరు కడుగబడి, పరిశుద్ధ పరచబడిన వారై నీతిమంతులుగా తీర్చబడిరి.**

మనము కడుగబడ్డాము, శుద్ధీకరించబడ్డాము మరియు నిరపరాధులుగా తీర్చబడ్డాము

| | | |
|---|---|---|
| కడుగబడుట | = | శుభ్రము చేయబడుట |
| శుద్ధీకరించబడుట | = | దేవుని కొరకు మరియు ఆయన కార్యముల కొరకు ప్రత్యేకించబడుట |
| నిరపరాధులుగా తీర్చబడుట | = | విడిపించబడుట, నిర్దోషులమని ప్రకటించుట, సంపూర్తిగా క్షమించబడుట, నిరపరాధిగా చేయబడుట, అసలు నేనింతకు ముందెన్నడూ పాపము చేయని వానిగా చేయబడుట. |

## 3.1. ఆయన కృపచే నిరపరాధులుగా తీర్చబడ్డాము:

రోమా 3:22-26

**అది యేసుక్రీస్తు నందలి విశ్వాసమూలమైనదై, నమ్మువారందరికి కలుగు దేవుని నీతియై యున్నది. ఏ భేధమును లేదు; అందరును పాపము చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారు. కాబట్టి నమ్మువారు ఆయన కృప చేతనే, క్రీస్తు యేసు నందలి విమోచనము ద్వారా ఉచితముగా నీతిమంతులని తీర్చబడుచున్నారు. పూర్వము చేయబడిన పాపములను దేవుడు తన ఓరిమి వలన ఉపేక్షించినందున, ఆయన తన నీతిని కనబరచవలెనని క్రీస్తుయేసు రక్తము నందలి విశ్వాసము ద్వారా ఆయనను కరుణాధారముగా బయలుపరచెను. దేవుడిప్పటి కాలమందు తన నీతిని కనబరచు నిమిత్తము, తాను నీతిమంతుడును యేసునందు విశ్వాసము గలవానిని నీతిమంతునిగా తీర్చువాడునై యుండుటకు ఆయన ఆలాగు చేసెను.**

తీతు 3 : 4-7

**మన రక్షకుడైన దేవుని యొక్క దయయు, మానవుల యెడల ఆయనకున్న ప్రేమయు ప్రత్యక్షమైనప్పుడు మనము నీతిని అనుసరించి చేసిన క్రియల మూలముగా కాక, తన కనికరము చొప్పుననే పునర్జన్మ సంబంధమైన స్నానము ద్వారాను, పరిశుద్ధాత్మ మనకు నూతన స్వభావము కలుగజేయుట ద్వారాను మనలను రక్షించెను. మనమాయన కృప వలన నీతిమంతులమని తీర్చబడి నిత్యజీవమును గూర్చిన నిరీక్షణను బట్టి దానికి వారసులమగుటకై ఆ పరిశుద్ధాత్మను మన రక్షకుడైన యేసుక్రీస్తు ద్వారా ఆయన మనమీద సమృద్ధిగా కుమ్మరించెను.**

## 3.2. విశ్వాసము ద్వారా నిరపరాధులముగా తీర్చబడ్డాము:

రోమా 5 : 1, 2

**కాబట్టి విశ్వాసమూలమున మనము నీతిమంతులముగా తీర్చబడి, మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా దేవునితో సమాధానము కలిగియుందము. మరియు ఆయన ద్వారా మనము విశ్వాసము వలన ఈ కృపయందు ప్రవేశము గలవారమై, అందులో నిలిచియుండి దేవుని మహిమను గూర్చిన నిరీక్షణను బట్టి అతిశయ పడుచున్నాము.**

మన విశ్వాసము ద్వారా నిరపరాధులముగా తీర్చబడ్డాము. మనమిప్పుడు దేవునితో సమాధానము కలిగియున్నాము.

రోమా 5:9

**కాబట్టి ఆయన రక్తము వలన ఇప్పుడు నీతిమంతులముగా తీర్చబడి, మరింత నిశ్చయముగా ఆయన ద్వారా ఉగ్రత నుండి రక్షింపబడుదుము.**

రోమా 3:25,26

**పూర్వము చేయబడిన పాపములను దేవుడు తన ఓరిమి వలన ఉపేక్షించినందున, ఆయన తన నీతిని కనుపరచవలెనని క్రీస్తుయేసు రక్తము నందలి విశ్వాసము ద్వారా ఆయనను కరుణాధారముగా బయలుపరచెను.**

కరుణాధారము = కరుణా పీఠము

మనము ఏ ఒక్కని ద్వారా దేవునితో సమాధాన పరచబడ్డామో ఆ క్రీస్తు మన కొరకు "కరుణా పీఠమయ్యెను".

నిర్గమ 25:21,22

**నేను నీకిచ్చు శాసనములను ఆ మందసములో నుంచవలెను. అక్కడ నేను నిన్ను కలిసికొని కరుణాపీఠము మీద నుండియు, శాసనములు గల మందసము మీద నుండు రెండు కెరూబుల మధ్య నుండియు, నేను ఇశ్రాయేలీయుల నిమిత్తము మీ కాజ్ఞాపించు సమస్తమును నీకు తెలియచెప్పెదను.**

లేవియ 16:14-15

**అప్పుడతడు ఆ కోడె రక్తములో కొంచెము తీసికొని తూర్పు ప్రక్కను కరుణాపీఠము మీద తన వ్రేలితో ప్రోక్షించి, కరుణాపీఠము ఎదుట తన వ్రేలితో ఆ రక్తములో కొంచెము ఏడుమారులు ప్రోక్షింపవలెను. అప్పుడతడు ప్రజలర్పించు పాపపరిహారార్థ బలియగు మేకను వధించి అడ్డతెర లోపలికి దాని రక్తము తెచ్చి ఆ కోడె రక్తముతో చేసినట్లు దీని రక్తముతోను చేసి, కరుణాపీఠము మీదను కరుణాపీఠము ఎదుటను దాని ప్రోక్షింపవలెను.**

కొలస్సీ 1:19-20,22

**ఆయన యందు సర్వసంపూర్ణత నివసింపవలెననియు, ఆయన సిలువ రక్తము చేత సంధిచేసి, ఆయన ద్వారా సమస్తమును, అవి భూలోకమందున్నవైనను, పరలోకమందున్నవైనను, వాటినన్నిటిని ఆయన ద్వారా తనతో సమాధానపరచుకొన వలెననియు తండ్రి అభీష్టమాయెను. తన సన్నిధిని పరిశుద్ధులుగాను, నిర్దోషులుగాను, నిరపరాధులుగాను నిలువబెట్టుటకు ఆయన మాంసయుక్తమైన దేహమందు మరణము వలన ఇప్పుడు మిమ్మును సమాధానపరచెను.**

## 3.3 విశ్వాసము వలన నీతిమంతులముగా చేయబడ్డాము:

రోమా 3:22

**అది యేసుక్రీస్తు నందలి విశ్వాసమూలమైనదై, నమ్ము వారందరికి కలుగు దేవుని నీతియై యున్నది.**

2 కొరింథీ 5:21

**ఎందుకనగా మనమాయన యందు దేవుని నీతి అగునట్లు పాపమెరుగని ఆయనను మన కోసము పాపముగా చేసెను.**

1 కొరింథీ 1 : 30,31

**అయితే ఆయన మూలముగా మీరు క్రీస్తుయేసు నందున్నారు. దేవుని మూలముగా**

*క్రీస్తునందు మనమెవరము?*

**ఆయన మనకు జ్ఞానమును, నీతియు, పరిశుద్ధతయు, విమోచనము నాయెను.**

ఫిలిప్పీ 3 : 8,9

**నిశ్చయముగా నా ప్రభువైన యేసుక్రీస్తును గూర్చిన అతిశ్రేష్ఠమైన జ్ఞానము నిమిత్తమై సమస్తమును నష్టముగా ఎంచుకొనుచున్నాను. క్రీస్తును సంపాదించుకొని, ధర్మశాస్త్రమూలమైన నా నీతిని గాక, క్రీస్తునందలి విశ్వాసము వలననైన నీతి అనగా విశ్వాసమును బట్టి దేవుడు అనుగ్రహించు నీతిగలవాడనై ఆయన యందు అగపడు నిమిత్తము.**

## అన్వయించుకొనుట:

**1. కాబట్టి ఇప్పుడు ఏ శిక్షావిధియు లేదు**

రోమా 8:1,33,34

**కాబట్టి ఇప్పుడు క్రీస్తుయేసు నందున్న వారికి ఏ శిక్షావిధియు లేదు. దేవునిచేత ఏర్పరచబడిన వారిమీద నేరము మోపువాడెవడు? నీతిమంతులుగా తీర్చువాడు దేవుడే; శిక్ష విధించు వాడెవడు? చనిపోయిన క్రీస్తుయేసే; అంతేకాదు, మృతులలో నుండి లేచినవాడును దేవుని కుడిపార్శ్వమున ఉన్నవాడును మన కొరకు విజ్ఞాపనము కూడా చేయువాడును ఆయనే.**

**2. దేవుని సన్నిధిలోనికి ప్రవేశించుటకుగాను మీరు ధైర్యాన్ని కలిగియున్నారు.**

ఎఫెసీ 2:13,18

**అయినను మునుపు దూరస్థులైన మీరు ఇప్పుడు క్రీస్తుయేసు నందు క్రీస్తు రక్తము వలన సమీపస్థులై యున్నారు.**

**ఆయన ద్వారానే మనము ఉభయులము ఒక్క ఆత్మయందు తండ్రి సన్నిధికి చేరగలిగి యున్నాము.**

ఎఫెసీ 3 : 12

**ఆయన యందలి విశ్వాసముచేత ధైర్యమును నిర్భయమైన ప్రవేశమును ఆయనను బట్టి మనకు కలిగియున్నవి.**

హెబ్రీ 10 :19,20

**సహోదరులారా, ఆయన రక్తము వలన పరిశుద్ధస్థలము నందు ప్రవేశించుటకు మనకు ధైర్యము కలిగియున్నది.**

**3. జయించే శక్తి అందుబాటులో నున్నది:**

ప్రకటన 12:11

**వారు గొఱ్ఱెపిల్ల రక్తమును బట్టియు, తామిచ్చిన సాక్ష్యమును బట్టియు, వానిని జయించి యున్నారు గాని, మరణము వరకు తమ ప్రాణములను ప్రేమించినవారు కారు.**

రోమా 5:17

**మరణము ఒకని అపరాధ మూలమున వచ్చినదై ఆ యొకని ద్వారానే యేలిన యెడల కృపాబాహుళ్యమును నీతి దానమును పొందువారు జీవము గలవారై, మరి నిశ్చయముగా యేసుక్రీస్తును ఒకని ద్వారానే యేలుదురు.**

**4. మీరు నీతియందు నడుచుకొనుచూ సహవాసమందు కూడా కొనసాగండి:**

1 యోహాను 1:7-9

**అయితే ఆయన వెలుగులో నున్న ప్రకారము మనమును వెలుగులో నడిచిన యెడల మనము అన్యోన్య సహవాసము గలవారమై యుందుము; అప్పుడు ఆయన కుమారుడైన యేసు రక్తము ప్రతి పాపము నుండి మనలను పవిత్రులనుగా చేయును. మనము పాపము లేనివారమని చెప్పుకొనిన యెడల, మనలను మనమే మోసపుచ్చు కొందుము; మరియు మనలో సత్యముండదు. మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల, ఆయన నమ్మదగినవాడును, నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి సమస్త దుర్నీతి నుండి మనలను పవిత్రులనుగా చేయును.**

# 4
# కడుగబడి మరియు పరిశుద్ధ పరచబడితిమి

1 కొరింథీ 6:9-11

**అన్యాయస్థులు దేవుని రాజ్యమునకు వారసులు కానేరరని మీకు తెలియదా? మోసపోకుడి, జారులైనను, విగ్రహారాధకులైనను, వ్యభిచారులైనను, ఆడంగితనము గలవారైనను, పురుష సంయోగులైనను, దొంగలైనను, లోభులైనను, త్రాగుబోతులైనను, దూషకులైనను, దోచుకొనువారైనను దేవుని రాజ్యమునకు వారసులు కానేరరు. మీలో కొందరు అట్టివారై యుంటిరి గాని, ప్రభువైన యేసుక్రీస్తు నామమునను మన దేవుని ఆత్మయందును మీరు కడుగబడి, పరిశుద్ధపరచబడిన వారై నీతిమంతులుగా తీర్చబడితిరి.**

హెగియాజో (గ్రీకు) = శుద్ధి, హెగియోస్‌మోస్ (గ్రీకు) - శుద్ధీకరణ

పరిశుద్ధపరచబడుట = ప్రత్యేకించబడుట, సమర్పించబడుట, ప్రతిష్ఠించబడుట, పవిత్రపరచబడుట.

1 కొరింథీ 1:2

**కొరింథులో నున్న దేవుని సంఘమునకు అనగా క్రీస్తుయేసు నందు పరిశుద్ధపరచబడినవారై పరిశుద్ధులుగా ఉండుటకు పిలువబడిన వారికిని, వారికిని మనకును ప్రభువుడా ఉన్న మన ప్రభువైన యేసుక్రీస్తు నామమున ప్రతి స్థలములో ప్రార్థించు వారికందరికిని శుభమని చెప్పి వ్రాయునది.**

1 కొరింథీ 1:30-31

**అయితే ఆయన మూలముగా మీరు క్రీస్తుయేసు నందున్నారు. దేవుని మూలముగా ఆయన మనకు జ్ఞానమును, నీతియు, పరిశుద్ధతయు, విమోచనము నాయెను.**

## 4.1. క్రీస్తు నందు మీరు ఏర్పరచబడినవారు:

1 పేతురు 2 : 9,10

**అయితే మీరు చీకటిలో నుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మిమ్మును పిలిచిన వాని గుణాతిశయములను ప్రచురము చేయు నిమిత్తము, ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజక సమూహమును, పరిశుద్ధ జనమును, దేవుని సొత్తయిన ప్రజలునై యున్నారు. ఒకప్పుడు ప్రజగా ఉండక యిప్పుడు దేవుని ప్రజయైతిరి. ఒకప్పుడు కనికరింపబడక యిప్పుడు కనికరింపబడిన వారైతిరి.**

దేవుని గుణాతిశయములు (అరేటాస్ (గ్రీకు) = గుణాతిశయములు) మీ ద్వారా తెలియపర్చబడవలెనని ఆయన కోరుచున్నాడు.

## 4.2. పరిశుద్ధులు ఒక్కసారియే పరిశుద్ధ పరచబడిరి:

పరిశుద్ధ హెగియోస్ (గ్రీకు) = అతిపరిశుద్ధమైనది, ప్రతిష్టితమైనది.

ఎఫెసీ 1:1

**దేవుని చిత్తము వలన క్రీస్తుయేసు అపోస్తలుడైన పౌలు ఎఫెసులో నున్న పరిశుద్ధులును క్రీస్తుయేసునందు విశ్వాసులునైన వారికి శుభమని చెప్పి వ్రాయునది.**

రోమా 1:7

**...రోమాలో ఉన్న దేవుని ప్రియులందరికి అనగా పరిశుద్ధులుగా పిలువబడిన వారికందరికి ...మన తండ్రియైన దేవుని నుండియు, ప్రభువైన యేసుక్రీస్తు నుండియు, కృపాసమాధానములు మీకు కలుగును గాక.**

ఫిలిప్పీ 4 : 21

**ప్రతి పరిశుద్ధునికి క్రీస్తుయేసు నందు వందనములు చెప్పుడి.**

కొలస్సీ 1:1-2

**కొలస్సయిలో ఉన్న పరిశుద్ధులకు, అనగా క్రీస్తునందు విశ్వాసులైన సహోదరులకు, దేవుని చిత్తము వలన క్రీస్తు యేసు అపొస్తలుడైన పౌలును సహోదరుడైన తిమోతియును శుభమని చెప్పి వ్రాయునది. మన తండ్రియైన దేవుని నుండి కృపయు, సమాధానమును మీకు కలుగును గాక.**

హెబ్రీ 10:9,10,14

**ఆయన—నీ చిత్తము నెరవేర్చుటకు ఇదిగో నేను వచ్చియున్నానని చెప్పుచున్నాడు. ఇవన్నియు ధర్మశాస్త్రము చొప్పున అర్పింపబడు చున్నవి. ఆ రెండవ దానిని స్థిరపరచుటకు మొదటి దానిని కొట్టివేయుచున్నాడు. యేసుక్రీస్తు యొక్క శరీరము ఒక్కసారియే అర్పింపబడుట చేత ఆ చిత్తమును బట్టి మనము పరిశుద్ధపరచబడి యున్నాము. ఒక్క అర్పణచేత ఈయన పరిశుద్ధ పరచబడు వారిని సదాకాలమునకు సంపూర్ణులనుగా చేసియున్నాడు.**

క్రీస్తు బలియాగము ద్వారా దేవుడు మనల్ని ఆయన కొరకు శుద్ధీకరించెను.

## 4.3. పరిశుద్ధత - ఇది అనుదినము కొనసాగు ప్రక్రియ:

మన అనుదిన క్రియా పూర్వక జీవితంలో, మనల్ని మనం దేవుని కొరకు ప్రత్యేకించుకొనుటలో కొనసాగెదము.

1 థెస్స 4:1-7

**మెట్టుకు సహోదరులారా, మేము ప్రభువైన యేసు ద్వారా మీకిచ్చిన ఆజ్ఞను మీరెరుగుదురు. కాగా మీరేలాగు నడుచుకొని దేవుని సంతోషపరచ వలెనో మా వలన నేర్చుకొనిన ప్రకారముగా మీరు నడుచుకొనుచున్నారు. ఈ విషయములో మీరు అంతకంతకు అభివృద్ధి నొందవలెనని మిమ్మును వేడుకొని ప్రభువైన యేసునందు హెచ్చరించు చున్నాము. మీరు పరిశుద్ధులగుటయే, అనగా మీరు జారత్వమునకు దూరముగా ఉండుటయే దేవుని చిత్తము. మీలో ప్రతివాడును, దేవుని ఎరుగని అన్యజనుల వలె కామాభిలాషయందు కాక, పరిశుద్ధత యందును ఘనతయందును తన తన ఘటమును ఎట్లు కాపాడుకొనవలెనో అది యెరిగి యుండుటయే దేవుని చిత్తము. ఈ విషయమందెవడును అతిక్రమించి తన సహోదరునికి మోసము చేయకుండవలెను; ఎందుకనగా మేము పూర్వము మీతో చెప్పి సాక్ష్యమిచ్చిన ప్రకారము ప్రభువు వీటన్నిటి విషయమై ప్రతిదండన చేయువాడు. పరిశుద్ధులగుటకే దేవుడు మనలను పిలిచెను గాని అపవిత్రులుగా ఉండుటకు పిలువలేదు.**

1 యోహాను 3:1-3

**మనము దేవుని పిల్లలమని పిలువబడునట్లు తండ్రి మనకెట్టి ప్రేమ ననుగ్రహించెనో చూడుడి; మనము దేవుని పిల్లలమే. ఈ హేతువు చేత లోకము మనలను ఎరుగదు, ఏలయనగా అది ఆయనను ఎరుగలేదు. ప్రియులారా ఇప్పుడు మనము దేవుని పిల్లలమై యున్నాము. మనమిక ఏమవుదుమో అది ఇంక ప్రత్యక్షపరచబడలేదు గాని ఆయన ప్రత్యక్షమైనప్పుడు ఆయన యున్నట్లుగానే ఆయనను చూతుము గనుక ఆయనను పోలియుందుమని యెరుగుదుము. ఆయన యందు ఈ నిరీక్షణ పెట్టుకొనిన ప్రతివాడును ఆయన పవిత్రుడై యున్నట్టుగా తన్ను పవిత్రునిగా చేసికొనును.**

**<u>అన్వయించుకొనుట:</u>**

### 1. మీ ప్రామాణికతలు విభిన్నమైనవి :

రోమా 12:1,2

**కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవయాగముగా మీ శరీరములను ఆయనకు సమర్పించు కొనుడని దేవుని వాత్సల్యమును బట్టి మిమ్మును బతిమాలుకొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్తమైనది. మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక, ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమునై యున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మీ మనస్సు మారి నూతనమగుట వలన రూపాంతరము పొందుడి.**

2 కొరింథీ 6 : 14–18

**మీరు అవిశ్వాసులతో జోడుగా ఉండకుడి. నీతికి దుర్నీతితో ఏమి సాంగత్యము? వెలుగునకు చీకటితో ఏమి పొత్తు? క్రీస్తునకు బెలియాలుతో ఏమి సంబంధము? అవిశ్వాసితో విశ్వాసికి పాలెక్కడిది? దేవుని ఆలయమునకు విగ్రహములతో ఏమి పొందిక? మనము జీవము గల దేవుని ఆలయమై యున్నాము; అందుకు దేవుడీలాగు సెలవిచ్చుచున్నాడు – నేను వారిలో నివసించి సంచరింతును. నేను వారి దేవుడనై యుందును వారు నా ప్రజలై యుందురు—కావున మీరు వారి మధ్య నుండి బయలు వెడలి ప్రత్యేకముగా ఉండుడి; అపవిత్రమైన దానిని ముట్టకుడని ప్రభువు చెప్పుచున్నాడు – మరియు నేను మిమ్మును చేర్చుకొందును, మీకు తండ్రినై యుందును. మీరు నాకు కుమారులును కుమార్తెలునై యుందురని సర్వశక్తి గల ప్రభువు చెప్పుచున్నాడు.**

2 కొరింథీ 7:1

**ప్రియులారా, మనకు ఈ వాగ్దానములు ఉన్నవి గనుక దేవుని భయముతో పరిశుద్ధతను సంపూర్తి చేసికొనుచు, శరీరమునకును ఆత్మకును కలిగిన సమస్త కల్మషము నుండి మనలను పవిత్రులనుగా చేసికొందము.**

## 2. మీ విలువలు విభిన్నమైనవి :

యోహాను 5:41,44

**నేను మనుష్యుల వలన మహిమ పొందువాడను కాను. అద్వితీయ దేవుని వలన వచ్చు మెప్పును కోరక యొకని వలన ఒకడు మెప్పు పొందుచున్న మీరు ఏలాగు నమ్మగలరు?**

## 3. "ప్రత్యేకింపబడిన" జీవితము హింసను మరియు హేళనను తీసుకురావచ్చును

యోహాను 17:13–19

**ఇప్పుడు నేను మీ యొద్దకు వచ్చుచున్నాను; నా సంతోషము వారియందు పరిపూర్ణమగునట్లు లోకమందు ఈ మాట చెప్పుచున్నాను. వారికి నీ వాక్యమిచ్చి యున్నాను. నేను లోకసంబంధిని కానట్టు వారును లోక సంబంధులు కారు గనుక లోకము వారిని ద్వేషించును. నీవు లోకములో నుండి వారిని తీసికొని పొమ్మని నేను ప్రార్థించుట లేదు గాని దుష్టుని నుండి వారిని కాపాడుమని ప్రార్థించుచున్నాను. నేను లోకసంబంధిని కానట్టు వారును లోక సంబంధులు కారు. సత్యమందు వారిని ప్రతిష్ఠ చేయుము; నీ వాక్యమే సత్యము. నీవు నన్ను లోకమునకు పంపిన ప్రకారము నేనును వారిని లోకమునకు పంపితిని. వారును సత్యమందు ప్రతిష్ఠ చేయబడునట్లు వారి కొరకై నన్ను ప్రతిష్ఠ చేసికొనుచున్నాను.**

2 తిమోతి 3:12

**క్రీస్తుయేసు నందు సద్భక్తితో బ్రదుక నుద్దేశించు వారందరు హింస పొందుదురు.**

## 4. మీ సాక్ష్యం ముఖ్యమైన అంశం:

1 పేతురు 2:9

**అయితే మీరు చీకటిలో నుండి ఆశ్చర్యకరమైన తన వెలుగులోనికి మిమ్మును పిలిచిన వాని గుణాతిశయములను ప్రచురము చేయు నిమిత్తము, ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజక సమూహమును, పరిశుద్ధ జనమును, దేవుని సొత్తయిన ప్రజలునై యున్నారు.**

సామెతలు 22:1

**గొప్ప ఐశ్వర్యము కంటే మంచి పేరును, వెండి బంగారముల కంటే దయయు కోరదగినవి.**

## 5. దేవుని పాత్రగా ఉండవలసిన ఆవశ్యకత:

2 తిమోతి 2:19-21

**అయినను దేవుని యొక్క స్థిరమైన పునాది నిలుకడగా ఉన్నది.— ప్రభువు తన వారిని ఎరుగును అనునదియు— ప్రభువు నామమును ఒప్పుకొను ప్రతివాడును దుర్నీతి నుండి తొలగిపోవలెను అనునదియు దానికి ముద్రగా ఉన్నది. గొప్ప యింటిలో వెండి పాత్రలును బంగారు పాత్రలును మాత్రమే గాక కఱ్ఱవియు మంటివియు కూడా ఉండును. వాటిలో కొన్ని ఘనతకును కొన్ని ఘనహీనతకును వినియోగింపబడును. ఎవడైనను వీటిలో చేరక తన్నుతాను పవిత్రపరచుకొనిన యెడల వాడు పరిశుద్ధపరచబడి, యజమానుడు వాడుకొనుటకు అర్హమై ప్రతి సత్కార్యమునకు స్థిరపరచబడి ఘనత నిమిత్తమైన పాత్రయై యుండును.**

కీర్తన 4:3

**యెహోవా తన భక్తులను తనకు ఏర్పరచుకొనుచున్నాడని తెలిసికొనుడి. నేను యెహోవాకు మొఱ్ఱపెట్టగా ఆయన ఆలకించును.**

# 5
# ఆశీర్వదింపబడ్డాము, ఐశ్వర్యవంతుల మయ్యాము మరియు విజయులమయ్యాము

## 5.1. ఆశీర్వదింపబడ్డాము:

ఎఫెసీ 1:3

**మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క తండ్రియగు దేవుడు స్తుతింపబడును గాక. ఆయన క్రీస్తునందు పరలోక విషయములలో ఆత్మ సంబంధమైన ప్రతి ఆశీర్వాదమును మనకనుగ్రహించెను.**

ఎఫెసీ 1:17-19

**...మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క దేవుడైన మహిమ స్వరూపియగు తండ్రి, తన్ను తెలిసికొనుట యందు మీకు జ్ఞానమును, ప్రత్యక్షతయును గల మనస్సు అనుగ్రహించునట్లు....**

కీర్తన 103 : 1-6

**నా ప్రాణమా, యెహోవా సన్నుతించుము. నా అంతరంగమునమన్న సమస్తమా, ఆయన పరిశుద్ధ నామమును సన్నుతించుము. నా ప్రాణమా, యెహోవాను సన్నుతించుము ఆయన చేసిన ఉపకారములలో దేనిని మరువకుము. ఆయన నీ దోషములన్నిటిని క్షమించువాడు. నీ సంకటములన్నిటిని కుదుర్చువాడు. సమాధిలో నుండి నీ ప్రాణమును విమోచించుచున్నాడు. కరుణా కటాక్షములు నీకు కిరీటముగా ఉంచుచున్నాడు. పక్షిరాజు యౌవనము వలె నీ యౌవనము క్రొత్త దగుచుండునట్లు మేలుతో నీ హృదయమును తృప్తిపరచుచున్నాడు. యెహోవా నీతిక్రియలు జరిగించుచు బాధింపబడు వారికందరికి న్యాయము తీర్చును.**

రోమా 8 : 32

**తన సొంత కుమారుని అనుగ్రహించుటకు వెనుకతీయక మన అందరి కొరకు ఆయనను అప్పగించినవాడు ఆయనతో పాటు సమస్తమును మనకెందుకు అనుగ్రహింపడు?**

లూకా 12 : 32

చిన్నమందా భయపడకుడి, మీకు రాజ్యము అనుగ్రహించుటకు మీ తండ్రికి ఇష్టమై యున్నది.

## 5.2. ఐశ్వర్యవంతులమయ్యాము:

1 కొరింథీ 1:5-7

క్రీస్తును గూర్చిన సాక్ష్యము మీలో స్థిరపరచబడినందున ఆయనయందు మీరు ప్రతి విషయములోను, అనగా సమస్త ఉపదేశములోను, సమస్త జ్ఞానములోను ఐశ్వర్యవంతులైతిరి. గనుక ఏ కృపావరమునందును లోపము లేక మీరు మన ప్రభువైన యేసుక్రీస్తు ప్రత్యక్షత కొరకు ఎదురుచూచు చున్నారు.

## 5.3. విజయుల మయ్యాము:

2 కొరింథీ 2:14

మా ద్వారా ప్రతి స్థలమందును క్రీస్తును గూర్చిన జ్ఞానము యొక్క సువాసనను కనపరచుచు ఆయన యందు మమ్మును ఎల్లప్పుడు విజయోత్సవముతో ఊరేగించుచున్న దేవునికి స్తోత్రము.

రోమా 5:17

మరణము ఒకని అపరాధమూలమున వచ్చినదై ఆ యొకని ద్వారానే యేలిన యెడల కృపా బాహుళ్యమును నీతిదానమును పొందువారు జీవము గలవారై, మరి నిశ్చయముగా యేసుక్రీస్తను ఒకని ద్వారానే యేలుదురు.

1 యోహాను 5:1,4

యేసే క్రీస్తయి యున్నాడని నమ్ము ప్రతివాడును దేవుని మూలముగా పుట్టియున్నాడు. పుట్టించిన వానిని ప్రేమించు ప్రతివాడును ఆయన మూలముగా పుట్టిన వానిని ప్రేమించును. దేవుని మూలముగా పుట్టిన వారందరును లోకమును జయించుదురు; లోకమును జయించిన విజయము మన విశ్వాసమే.

1 కొరింథీ 15 : 57

అయినను మన ప్రభువైన యేసుక్రీస్తు మూలముగా మనకు జయము అనుగ్రహించుచున్న దేవునికి స్తోత్రము కలుగును గాక.

## <u>అన్వయించుకొనుట:</u>

## 1. క్రీస్తునందు మీరు కలిగియున్న శ్రేష్టమైన వాటిని అంగీకరించండి.

ఫిలేమోను 1:6

క్రీస్తును బట్టి మీ యందున్న ప్రతి శ్రేష్టమైన వరము విషయమై నీవు అనుభవ

**పూర్వకముగా ఎరుగుట వలన ఇతరులు నీ విశ్వాసమందు పాలివారగుట అనునది కార్యకారి కావలయునని వేడుకొనుచున్నాను.**

**2. ధన్యులమనే వైఖరిని కలిగియుండుము** – మీ ప్రస్తుతపు పరిస్థితి మీ చివరి గమ్యానికి సూచన కాదు.

## 3. దేవునిలో మీ సామర్థ్యాన్ని గుర్తించండి

2 కొరింథీ 3:5

**మా వలన ఏదైన అయినట్లుగా ఆలోచించుటకు మాయంతట మేమే సమర్థులమని కాదు; మా సామర్థ్యము దేవుని వలననే కలిగియున్నది.**

## 4. నిష్క్రమించుటను తిరస్కరించిన యెడల విజయము మీదే

1 తిమోతి 6:12

**విశ్వాస సంబంధమైన మంచి పోరాటము పోరాడుము, నిత్యజీవమును చేపట్టుము. దాని పొందుటకు నీవు పిలువబడి అనేక సాక్షుల యెదుట మంచి ఒప్పుకోలు ఒప్పుకుంటివి.**

# 6

# క్రీస్తుతో గుర్తించబడుట - సిలువ వేయబడుట, పాతిపెట్ట బడుట, లేపబడుట, కూర్చుండుట

మనము క్రీస్తునందు ఉన్నాము గనుక, ఆయన సిలువ, సమాధి, పునరుత్థానము, ఆరోహణము మరియు తండ్రి కుడిపార్శ్వమున కూర్చుండుటలలో మనము ఆయనతో గుర్తింపబడ్డాము.

క్రీస్తుతో మన ప్రస్తుత ఐక్యత ఆయన గతములో సాధించిన వాటికి మనల్ని పాలిభాగస్థులను చేసింది. క్రీస్తుతో మన ప్రస్తుత ఏకత్వము మనల్ని ఆయనతో ఒక్కటిగా చేసింది. గతములో ఆయన నెరవేర్చిన కార్యములన్నింటిలోను మనము ఆయనలో ఉన్నామని గుర్తింపు నొందాము.

2 కొరింథీ 5:17

**కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి; పాతవి గతియించెను, ఇదిగో క్రొత్తవాయెను.**

రోమా 6

**అలాగైన ఏమందుము? కృప విస్తరింపవలెనని పాపమందు నిలిచియుందుమా? అట్లనరాదు. పాపము విషయమై చనిపోయిన మనము ఇకమీదట ఏలాగు దానిలో జీవించుదుము? క్రీస్తుయేసు లోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా? కాబట్టి తండ్రి మహిమ వలన క్రీస్తు మృతులలో నుండి యేలాగు లేపబడెనో, ఆలాగే మనమును నూతన జీవము పొందినవారమై నడుచుకొనునట్లు, మనము బాప్తిస్మము వలన మరణములో పాలుపొందుటకై ఆయనతో కూడా పాతిపెట్టబడితిమి. మరియు ఆయన మరణము యొక్క సాదృశ్యమందు ఆయనతో ఐక్యముగలవారమైన యెడల, ఆయన పునరుత్థానము యొక్క సాదృశ్యమందును ఆయనతో ఐక్యము గలవారమై యుందుము. ఏమనగా మనమికను పాపమునకు దాసులము కాకుండుటకు పాపశరీరము నిరర్థకమగునట్లు, మన ప్రాచీన స్వభావము ఆయనతో కూడా సిలువవేయబడెనని యెరుగుదుము. చనిపోయినవాడు పాపవిముక్తుడని తీర్పు పొందియున్నాడు. మనము క్రీస్తుతో కూడా చనిపోయిన యెడల, మృతులలో నుండి లేచిన క్రీస్తు ఇకను చనిపోదనియు, మరణమునకు ఇకను ఆయన మీద ప్రభుత్వము లేదనియు**

ఎరిగి, ఆయనతో కూడా జీవించుదుమని నమ్ముచున్నాము. ఏలయనగా ఆయన చనిపోవుట చూడగా, పాపము విషయమై, ఒక్కమారే చనిపోయెను. గాని ఆయన జీవించుట చూడగా, దేవుని విషయమై జీవించుచున్నాడు. అటువలె మీరును పాపము విషయమై మృతులుగాను, దేవుని విషయమై క్రీస్తుయేసు నందు సజీవులుగాను మిమ్మును మీరే యెంచుకొనుడి. కాబట్టి శరీర దురాశలకు లోబడునట్లుగా చావునకు లోనైన మీ శరీరమందు పాపమును ఏలనియ్యకుడి. మరియు మీ అవయవములను దుర్నీతి సాధనములుగా పాపమునకు అప్పగింపకుడి, అయితే మృతులలో నుండి సజీవులమనుకుని, మిమ్మును మీరే దేవునికి అప్పగించుకొనుడి. మీరు కృపకే గాని ధర్మశాస్త్రమునకు లోనైనవారు కారు గనుక పాపము మీ మీద ప్రభుత్వము చేయదు.

అట్లయిన యెడల కృపకే గాని ధర్మశాస్త్రమునకు లోనగువారము కామని పాపము చేయుదుమా? అదెన్నటికిని కూడదు. లోబడుటకు దేనికి మిమ్మును మీరు దాసులుగా అప్పగించు కొందురో, అది చావు నిమిత్తముగా పాపమునకే గాని, నీతి నిమిత్తముగా విధేయతకే గాని దేనికి మీరు లోబడుదురో దానికే దాసులగుదురని మీరెరుగరా. మీరు పాపమునకు దాసులై యుంటిరి. గాని యే ఉపదేశ క్రమమునకు మీరు అప్పగింపబడితిరో, దానికి హృదయ పూర్వకముగా లోబడినవారై, పాపము నుండి విమోచింపబడి నీతికి దాసులైతిరి; ఇందుకు దేవునికి స్తోత్రము. మీ శరీర బలహీనతను బట్టి మనుష్య రీతిగా మాటలాడుచున్నాను; ఏమనగా అక్రమము చేయుటకై, అపవిత్రతకును, అక్రమమునకును మీ అవయవములను దాసులుగా ఏలాగు అప్పగించితిరో, అలాగే పరిశుద్ధత కలుగుటకై యిప్పుడు మీ అవయవములను నీతికి దాసులుగా అప్పగించుడి. మీరు పాపమునకు దాసులై యున్నప్పుడు నీతి విషయమై నిర్బంధము లేనివారై యుంటిరి. అప్పటి క్రియల వలన మీకేమి ఫలము కలిగెను? వాటిని గురించి మీరిప్పుడు సిగ్గుపడుచున్నారు కారా? వాటి అంతము మరణమే, అయినను ఇప్పుడు పాపము నుండి విమోచింపబడి దేవునికి దాసులైనందున పరిశుద్ధత కలుగుటయే మీకు ఫలము; దాని అంతము నిత్యజీవము. ఏలయనగా పాపము వలన వచ్చు జీతము మరణము, అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తుయేసు నందు నిత్యజీవము.

కొలొస్సి 2:11-15

మీరును క్రీస్తు సున్నతియందు శరీరేచ్ఛలతో కూడిన స్వభావమును విసర్జించి ఆయనయందు చేతులతో చేయబడని సున్నతి పొందితిరి. మీరు బాప్తిస్మమందు ఆయనతో కూడా పాతిపెట్టబడినవారై ఆయనను మృతులలో నుండి లేపిన దేవుని ప్రభావమందు విశ్వసించుట ద్వారా ఆయనతో కూడా లేచిరి. మరియు అపరాధముల వలనను, శరీరమందు సున్నతి పొందక యుండుట వలనను మీరు మృతులై యుండగా... మన అపరాధములన్నిటిని

**క్షమించి, ఆయనతో కూడా మిమ్మును జీవింపజేసెను...**

ఎఫెసీ 2:1-7

**మీ అపరాధముల చేతను, పాపముల చేతను మీరు చచ్చినవారై యుండగా, ఆయన మిమ్మును క్రీస్తుతో కూడా బ్రదికించెను. మీరు వాటిని చేయుచు వాయుమండల సంబంధమైన అధిపతిని, అనగా అవిధేయులైన వారిని ఇప్పుడు ప్రేరేపించు శక్తికి అధిపతిని అనుసరించి యీ ప్రపంచ ధర్మము చొప్పున మునుపు నడుచుకొంటిరి. వారితో కలిసి మనమందరమును శరీరము యొక్కయు, మనస్సు యొక్కయు కోరికలను నెరవేర్చుకొనుచు, మన శరీరాశలను అనుసరించి మునుపు ప్రవర్తించుచు, కడమవారి వలెనే స్వభావసిద్ధముగా దైవోగ్రతకు పాత్రులమై యుంటిమి. అయినను దేవుడు కరుణా సంపన్నుడై యుండి, మనము మన అపరాధముల చేత చచ్చినవారమై యుండినప్పుడు సయితము మన యెడల చూపిన తన మహాప్రేమ చేత మనలను క్రీస్తుతో కూడా బ్రదికించెను. కృపచేత మీరు రక్షింపబడి యున్నారు. క్రీస్తుయేసు నందు ఆయన మనకు చేసిన ఉపకారము ద్వారా అత్యధికమైన తన కృపామహదైశ్వర్యమును రాబోవు యుగములలో కనపరచు నిమిత్తము క్రీస్తు యేసు నందు మనలను ఆయనతో కూడా లేపి, పరలోకమందు ఆయనతో కూడా కూర్చుండ బెట్టెను.**

- క్రీస్తుతో సిలువ వేయబడుట—శరీరము యొక్క పాపము నాశనము చేయబడును.
- క్రీస్తుతో పాతిపెట్టబడుట—గత జీవితం నుండి ప్రత్యేకింపబడెను
- క్రీస్తుతో కూడా మరణము నుండి జీవింప చేయబడుట—నూతన జీవం అనుగ్రహింపబడెను.
- క్రీస్తుతో పాటు ఉన్నత స్థానములలోనికి లేపబడ్డాము—ప్రస్తుత యుగము/లోకము నుండి ప్రత్యేకింపబడెను.
- క్రీస్తుతో కూర్చుండుట—యేలుటకు మరియు పరిపాలించుటకు స్థానమివ్వబడెను.

## 6.1. క్రీస్తుతో సిలువ వేయబడుట-శరీరము యొక్క పాపము నాశనము చేయబడెను

గలతీ 2 : 20

**నేను క్రీస్తుతో కూడా సిలువ వేయబడియున్నాను; ఇకను జీవించువాడను నేను కాను, క్రీస్తే నాయందు జీవించుచున్నాడు. నేనిప్పుడు శరీరమందు జీవించుచున్న జీవితము నన్ను ప్రేమించి, నా కొరకు తన్ను తాను అప్పగించుకొనిన దేవుని కుమారుని యందలి విశ్వాసము వలన జీవించుచున్నాను.**

కొలస్సీ 2 : 11

**మీరును, క్రీస్తు సున్నతియందు, శరీరేచ్ఛలతో కూడిన స్వభావమును విసర్జించి ఆయనయందు చేతులతో చేయబడని సున్నతి పొందితిరి.**

## అన్వయించుకొనుట:

పాపపు శరీరము, పాపపు శక్తి, పాపపు పాత స్వభావము నాశనము చేయబడెను. కాబట్టి పాపము విషయములో మిమ్మల్ని మీరు మృతులని ఎంచుకొనుడి.

రోమా 6వ అధ్యాయమందలి 3 ప్రముఖ పదాలు వాడబడెను:

"యెరుగుదుము" – సత్యమును ఎరుగుదుము. మీరు సిలువ వేయబడ్డారు పాతపెట్టబడ్డారు, లేపబడ్డారు.

"ఎంచుకొనుడి" – సత్యాన్ని అంగీకరించు. ఇది ఒక వాస్తవమని అంగీకరించు.

"అప్పగించుకొనుము" – దేవునికి మిమ్మల్ని మీరు అప్పగించుకొనుడి.

## 6.2. క్రీస్తుతో పాటు పాతిపెట్టబడుట–గత జీవితము నుండి ప్రత్యేకింపబడెను

ఎఫెసీ 4 : 20–25

**అయితే మీరు యేసును గూర్చి విని, ఆయన యందలి సత్యము ఉన్నది ఉన్నట్టుగానే ఆయన యందు ఉపదేశింపబడిన వారైన యెడల... మునుపటి ప్రవర్తన విషయములోనైతే, మోసకరమైన దురాశల వలన చెడిపోవు మీ ప్రాచీన స్వభావమును వదలుకొని మీ చిత్తవృత్తి యందు నూతనపరచబడిన వారై, నీతియు యథార్థమైన భక్తియుగలవారై, దేవుని పోలికగా సృష్టింపబడిన నవీన స్వభావమును ధరించుకొనవలెను. మనము ఒకరికొకరము అవయవములై యున్నాము గనుక మీరు అబద్ధమాడుట మాని ప్రతివాడును తన పొరుగువానితో సత్యమే మాటలాడవలెను.**

కొలస్సీ 3:3

**ఏలయనగా మీరు మృతిపొందితిరి, మీ జీవము క్రీస్తుతో కూడా దేవునియందు దాచబడి యున్నది.**

## అన్వయించుకొనుట:

మీరు గత జీవితం నుండి ప్రత్యేకింపబడ్డారు గనుక మునుపటి జీవిత విధానాన్ని విడచిపెట్టండి.

## 6.3. క్రీస్తుతో పాటు మరణము నుండి జీవింప చేయబడుట–నూతన జీవం అనుగ్రహింపబడెను

ఎఫెసీ 2:1–3

**మీ అపరాధముల చేతను పాపముల చేతను మీరు చచ్చిన వారై యుండగా ఆయన మిమ్మును క్రీస్తుతో కూడా బ్రదికించెను. మీరు వాటిని చేయుచు, వాయు మండల సంబంధమైన అధిపతిని, అనగా అవిధేయులైన వారిని ఇప్పుడు ప్రేరేపించు శక్తికి అధిపతిని అనుసరించి, యీ ప్రపంచ ధర్మము చొప్పున మునుపు నడుచుకొంటిరి. వారితో కలిసి మనమందరమును శరీరము యొక్కయు, మనస్సు యొక్కయు కోరికలను నెరవేర్చుకొనుచు, మన శరీరాశలను అనుసరించి మునుపు ప్రవర్తించుచు, కడమ వారివలెనే స్వభావ సిద్ధముగా దైవోగ్రతకు పాత్రులమై యుంటిమి.**

### అన్వయించుకొనుట:

నూతన సృష్టి జీవితాన్ని జీవించండి:

## 6.4. క్రీస్తుతో పాటు పరలోకములోనికి లేపబడుట—ప్రస్తుత యుగము/లోకము నుండి ప్రత్యేకింపబడెను.

ఎఫెసీ 2:7

**క్రీస్తుయేసునందు మనలను ఆయనతో కూడా లేపి, పరలోకమందు ఆయనతో కూడా కూర్చుండబెట్టెను.**

కొలస్సీ 3:1,3

**'మీరు క్రీస్తుతో కూడా లేపబడినవారైతే పైనున్న వాటినే వెదకుడి, అక్కడ క్రీస్తు దేవుని కుడిపార్శ్వమున కూర్చుండియున్నాడు. ఏలయనగా మీరు మృతిపొందితిరి, మీ జీవము క్రీస్తుతో కూడా దాచబడియున్నది'.**

గలతీ 6:14

**అయితే మన ప్రభువైన యేసుక్రీస్తు సిలువయందు తప్ప మరి దేనియందును అతిశయించుట నాకు దూరమవును గాక; దానివలన నాకు లోకమును లోకమునకు నేనును సిలువ వేయబడి యున్నాము.**

### అన్వయించుకొనుట:

ప్రస్తుత యుగము నుండి మీరు వేరు చేయబడ్డారు. కావున పైనున్న వాటిమీదనే మీ మనస్సుంచుడి.

## 6.5. క్రీస్తుతో పాటు కూర్చుండ పెట్టబడుట—యేలుటకు మరియు పరిపాలించుటకు స్థానమివ్వబడెను.

ఎఫెసీ 2:7

**క్రీస్తుయేసు నందు మనలను ఆయనతో కూడా లేపి, పరలోకమందు ఆయనతో కూడా కూర్చుండబెట్టెను.**

## <u>అన్వయించుకొనుట:</u>

మీ అధికారమును అభ్యాసము చేయండి.

# 7
# విమోచింపబడితిమి

ఎఫెసీ 1-7

**దేవుని కృపామహద్దైశ్వర్యమును బట్టి ఆ ప్రియుని యందు ఆయన రక్తము వలన మనకు విమోచనము, అనగా మన అపరాధములకు క్షమాపణ మనకు కలిగియున్నది.**

కొలస్సీ 1:12-14

**తేజోవాసులైన పరిశుద్ధుల స్వాస్థ్యములో పాలివారమగుటకు మనలను పాత్రులనుగా చేసిన తండ్రికి మీరు కృతజ్ఞతాస్తుతులు చెల్లింపవలెననియు... ఆయన మనలను అంధకార సంబంధమైన అధికారములో నుండి విడుదల చేసి, తాను ప్రేమించిన తన కుమారుని యొక్క రాజ్య నివాసులనుగా చేసెను. ఆ కుమారుని యందు మనకు విమోచనము, అనగా పాపక్షమాపణ కలుగుచున్నది.**

"విమోచన"ను తర్జుమా చేయుటకు వాడిన గ్రీకు పదములు.
అగారిడ్జో (గ్రీకు) = "కొనబడినది", "మార్కెట్‌కు వెళ్ళడం" మార్కెట్ ప్రదేశాన్ని వర్ణించుటకు వాడబడింది, ప్రత్యేకంగా బానిసలను అమ్మే మార్కెట్‌ను.

1కొరింథీ 6:20

**విలువపెట్టి కొనబడిన (అగారిడ్జో) వారు గనుక మీ దేహముతో దేవుని మహిమపరచుడి.**

ప్రకటన 5:9,10

**ఆ పెద్దలు — నీవు ఆ గ్రంథమును తీసుకొని దాని ముద్రలను విప్పుటకు యోగ్యుడవు, నీవు వధింపబడిన వాడవై నీ రక్తమిచ్చి, ప్రతి వంశములోను, ఆయా భాషలు మాటలాడు వారిలోను, ప్రతి ప్రజలోను, ప్రతి జనములోను, దేవుని కొరకు మనుష్యులను కొని (అగారిడ్జో) మా దేవునికి వారిని ఒక రాజ్యముగాను, యాజకులనుగాను చేసితివి, గనుక వారు భూలోకమందు ఏలుదురని క్రొత్త పాట పాడుదురు.**

ఎక్సాగ్రిడ్జో (గ్రీకు) = బానిసలను అమ్మే మార్కెట్‌లో బానిసను కొనుట

గలతీ 3:13,14

**ఆత్మను గూర్చిన వాగ్దానము విశ్వాసము వలన మనకు లభించునట్లు, అబ్రహాము పొందిన ఆశీర్వచనము క్రీస్తు యేసు ద్వారా అన్యజనులకు కలుగుటకై, క్రీస్తు మనకోసము శాపమై మనలను ధర్మశాస్త్రము యొక్క శాపము నుండి విమోచించెను (ఎక్సాగ్రిడ్జో). ఇందును గూర్చి - మ్రాను మీద వ్రేలాడిన ప్రతివాడును శాపగ్రస్తుడని వ్రాయబడి యున్నది.**

గలతీ 4 : 4,5

**అయితే కాలము పరిపూర్ణమైనప్పుడు దేవుడు తన కుమారుని పంపెను; ఆయన స్త్రీ యందు పుట్టి, మనము దత్తపుత్రులము కావలెనని ధర్మశాస్త్రమునకు లోబడియున్న వారిని విమోచించుటకై (ఎక్సాగ్రిడ్జో) ధర్మశాస్త్రమునకు లోబడినవాడాయెను.**

లూట్రూ (గ్రీకు) = క్రయధనము చెల్లించుట ద్వారా ఒక బానిసను విమోచించుట.

తీతు 2:14

**ఆయన సమస్తమైన దుర్నీతి నుండి మనలను విమోచించి (లూట్రూ); సత్క్రియలయందాశక్తిగల ప్రజలను తన కోసరము పవిత్రపరచుకొని తన సొత్తుగా చేసికొనుటకు తన్నుతానే మన కొరకు అర్పించుకొనెను.**

యాన్‌టిలుట్రోన్ (గ్రీకు) = విమోచన ధనం, క్రయ ధనం

1 తిమోతి 2:5,6

**దేవుడొక్కడే, దేవునికిని నరులకును మధ్యవర్తియు ఒక్కడే; ఆయన క్రీస్తుయేసను నరుడు. ఈయన అందరి కొరకు విమోచన క్రయధనముగా (యాన్‌టిలుట్రోన్) తన్నుతానే సమర్పించుకొనెను. దీనిని గూర్చిన సాక్ష్యము యుక్తకాలముల యందు ఇయ్యబడును.**

అపోల్యుట్రోసిస్ (గ్రీకు) = మనకు మన పూర్వపు స్థితిని తిరిగిచ్చుటకు గాను విమోచన ధనాన్ని చెల్లించుట.

ఎఫెసీ 1:7

**దేవుని కృపామహదైశ్వర్యమును బట్టి ఆ ప్రియుని యందు ఆయన రక్తము వలన మనకు విమోచనము (అపోల్యుట్రోసిస్) అనగా మన అపరాధములకు క్షమాపణ మనకు కలిగియున్నది.**

1కొరింథీ 1:30-31

**అయితే ఆయన మూలముగా మీరు క్రీస్తుయేసు నందున్నారు. దేవుని మూలముగా ఆయన మనకు జ్ఞానమును, నీతియు, పరిశుద్ధతయు విమోచనము నాయెను (అపోల్యుట్రోసిస్).**

## 7.1. మనము దేనినుండి విమోచింపబడ్డాము?

### 7.1.1. అంధకార సంబంధమైన అధికారము నుండి

కొలస్సీ 1:13,14

**ఆయన మనలను అంధకార సంబంధమైన అధికారములో నుండి విడుదల చేసి తాను ప్రేమించిన తన కుమారుని యొక్క రాజ్య నివాసులనుగా చేసెను. ఆ కుమారుని**

యందు మనకు విమోచనము, అనగా పాపక్షమాపణ కలుగుచున్నది.

### 7.1.2. ధర్మశాస్త్రము యొక్క శాపము నుండి

గలతీ 3:14

క్రీస్తు మన కోసము శాపమై మనలను ధర్మశాస్త్రము యొక్క శాపము నుండి విమోచించెను; ఇందును గూర్చి మ్రానుమీద వ్రేలాడిన ప్రతివాడును శాపగ్రస్తుడు అని వ్రాయబడియున్నది.

### 7.1.3. సమస్తమైన దుర్నీతి నుండి

తీతు 2:14

ఆయన సమస్తమైన దుర్నీతి నుండి మనలను విమోచించి, సత్క్రియల యందాసక్తిగల ప్రజలను తన కోసరము పవిత్రపరచుకొని తన సొత్తుగా చేసికొనుటకు తన్నుతానే మనకొరకు అర్పించుకొనెను.

### 7.1.4. ప్రస్తుతపు దుష్ట కాలములో నుండి

గలతీ 1:3,4

తండ్రియైన దేవుని నుండియు మన ప్రభువైన యేసుక్రీస్తు నుండియు మీకు కృపయు, సమాధానమును కలుగును గాక. మన తండ్రియైన దేవుని చిత్త ప్రకారము క్రీస్తు మనలను ప్రస్తుతపు దుష్టకాలములో నుండి విమోచింప వలెనని మన పాపముల నిమిత్తము తన్నుతాను అప్పగించుకొనెను.

### 7.1.5. మరణ భయము నుండి

హెబ్రీ 2:14,15

కాబట్టి ఆ పిల్లలు రక్తమాంసములు గలవారై నందున ఆ ప్రకారమే మరణము యొక్క బలము గల వానిని, అనగా అపవాదిని మరణము ద్వారా నశింపజేయుటకును, జీవితకాలమంతయు మరణ భయము చేత దాస్యమునకు లోబడిన వారిని విడిపించుటకును, ఆయన కూడా రక్తమాంసములలో పాలివాడాయెను.

### 7.1.6. పితృపారంపర్యమైన వ్యర్థ ప్రవర్తన నుండి

1 పేతురు 1:18,19

పితృపారంపర్యమైన మీ వ్యర్థ ప్రవర్తనను విడిచిపెట్టునట్లుగా వెండి బంగారముల వంటి క్షయ వస్తువుల చేత మీరు విమోచింపబడలేదు గాని అమూల్యమైన రక్తము చేత అనగా నిర్దోషమును నిష్కళంకమునగు గొఱ్ఱెపిల్ల వంటి క్రీస్తు రక్తము చేత, విమోచింపబడితిరని మీరెరుగుదురు గదా.

## 7.2. దేవునితో సమాధాన స్థితి పొందియున్నాము

రోమా 5:11

**అంతేకాదు; మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా మనము దేవుని యందు అతిశయపడుచున్నాము; ఆయన ద్వారానే మనము ఇప్పుడు సమాధాన స్థితి పొందియున్నాము.**

ప్రాయశ్చిత్తము కెటల్లాగె(గ్రీకు)= మార్చుట – విదేశి ద్రవ్యమును మార్చు వ్యాపారము, సరియైన విలువగల వాటిని మార్చుకొనుట

= తారతమ్యతను సరిచేయుట, సమాధానము నొందుట, దయకు ప్రాప్తులగుట, మారుమనస్సు పొంది మరియు ప్రాయశ్చిత్తార్థమైన క్రీస్తు మరణము నందు నమ్మిక యుంచిన పాపులకు దేవుని దయ సమకూర్చబడినదని క్రొత్త నిబంధనలో తెలుపబడినది.

## 7.3. క్రీస్తే మన విమోచనము

1 కొరింథీ 1:30,31

**ఆయన మూలముగా మీరు క్రీస్తుయేసు నందున్నారు. దేవుని మూలముగా ఆయన మనకు జ్ఞానమును, నీతియు, పరిశుద్ధతయు, విమోచనము నాయెను.**

**<u>అన్వయించుకొనుట</u>**

1. అలా చెప్పండి !

కీర్తన 107:2

**యెహోవా విమోచించిన వారు ఆ మాట పలుకుదురు గాక. విరోధుల చేతిలో నుండి ఆయన విమోచించిన వారును.**

2. నిర్భయంగా నడవండి !

ప్రకటన 12:11

**వారు గొఱ్ఱెపిల్ల రక్తమును బట్టియు, తామిచ్చిన సాక్ష్యమును బట్టియు వానిని జయించియున్నారు గాని, మరణము వరకు తమ ప్రాణములను ప్రేమించినవారు కారు.**

# 8
# స్వతంత్రులముగా చేయబడ్డాము

## 8.1. ధర్మశాస్త్ర సంబంధమైన దాస్యము నుండి స్వతంత్రత

గలతీ 2:3,4,16

**అయినను నాతో కూడా నున్న తీతు గ్రీసు దేశస్థుడైనను అతడు సున్నతి పొందుటకు బలవంత పెట్టబడలేదు. మనలను దాసులుగా చేసికొన వలెనని క్రీస్తు యేసు వలన మనకు కలిగిన మన స్వాతంత్ర్యమును వేగుచూచుటకు, రహస్యముగా తేబడి దొంగతనముగా ప్రవేశించిన కపట సహోదరుల వలన జరిగినది. మనుష్యుడు యేసుక్రీస్తు నందలి విశ్వాసము వలననే గాని ధర్మశాస్త్ర సంబంధమైన క్రియల మూలమున నీతిమంతుడుగా తీర్చబడడని యెరిగి మనమును ధర్మశాస్త్ర సంబంధమైన క్రియల మూలమున గాక క్రీస్తు నందలి విశ్వాసము వలననే నీతిమంతులమని తీర్చబడుటకై యేసుక్రీస్తునందు విశ్వాసముంచి యున్నాము; ధర్మశాస్త్ర సంబంధ క్రియల మూలమున ఏ శరీరియు నీతిమంతుడని తీర్చబడడు గదా.**

గలతీ 5:6

**యేసుక్రీస్తు నందుండు వారికి సున్నతి పొందుట యందేమియు లేదు, పొందకపోవుట యందేమియు లేదు గాని ప్రేమ వలన కార్యసాధకమగు విశ్వాసమే ప్రయోజనకరమగును.**

గలతీ 6:15

**క్రొత్త సృష్టి పొందుటయే గాని సున్నతి పొందుట యందేమియు లేదు, పొందకపోవుట యందేమియు లేదు.**

రోమా 7:4

**కావున నా సహోదరులారా, మనము దేవుని కొరకు ఫలమును ఫలించునట్లు మృతులలో నుండి లేపబడిన క్రీస్తు అను వేరొకని చేరుటకై మీరును ఆయన శరీరము ద్వారా ధర్మశాస్త్రము విషయమై మృతులైతిరి.**

**అన్వయించుకొనుట**

1. మీరొక మతానికి చెందినవారు కారు. మీరొక వ్యక్తికి చెందినవారు.
2. మీరు మత ఆచారాలలో ఒక భాగంగా జీవించరు. మీరు క్రీస్తుయేసు నందు జీవిస్తారు.

## 8.2. బలహీనమైన మరియు నిష్ప్రయోజనమైన సంప్రదాయాల నుండి స్వతంత్రత

గలతీ 4:6-11

మరియు మీరు కుమారులై యున్నందున – నాయానా తండ్రీ అని మొఱ్ఱపెట్టు తన కుమారుని ఆత్మను దేవుడు మన హృదయముల లోనికి పంపెను. కాబట్టి నీవిక దాసుడవు కావు కుమారుడవే. కుమారుడవైతే దేవుని ద్వారా వారసుడవు. ఆ కాలమందైతే మీరు దేవుని ఎరుగనివారై, నిజమునకు దేవుళ్ళు కానివారికి దాసులై యుంటిరి గాని యిప్పుడు మీరు దేవునిని ఎరిగినవారును, మరి విశేషముగా దేవునిచేత ఎరుగబడినవారునై యున్నారు గనుక, బలహీనమైనవియు, నిష్ప్రయోజనమైనవియునైన మూల పాఠముల తట్టు మరలా తిరుగనేల? మునుపటి వలె మరల వాటికి దాసులై యుండగోరనేల? మీరు దినములను, మాసములను, ఉత్సవ కాలములను, సంవత్సరములను ఆచరించుచున్నారు. మీ విషయమై నేను పడిన కష్టము వ్యర్థమైపోవునేమో అని మిమ్మును గూర్చి భయపడుచున్నాను.

ఫిలిప్పీ 3:3

ఎందుకనగా శరీరమును ఆస్పదము చేసికొనక దేవుని యొక్క ఆత్మ వలన ఆరాధించుచు, క్రీస్తుయేసు నందు అతిశయపడుచున్న మనమే సున్నతి ఆచరించువారము.

## 8.3. మనుష్యులు చేసిన ఆజ్ఞలు మరియు పద్ధతుల నుండి స్వతంత్రత

కొలస్సీ 2:18-23

అతి వినయాసక్తుడై దేవదూతారాధనయందు ఇచ్ఛగలిగి, తాను చూచిన వాటిని గూర్చి గొప్పగా చెప్పుకొనుచు, తన శరీరసంబంధమైన మనస్సు వలన ఊరక ఉప్పొంగుచు, శిరస్సును హత్తుకొనని వాడెవడును మీ బహుమానమును అపహరింప నియ్యకుడి; ఆ శిరస్సు మూలముగా సర్వశరీరము కీళ్లచేతను, నరముల చేతను పోషింపబడి అతుకబడినదై, దేవుని వలన కలుగు వృద్ధితో అభివృద్ధి పొందుచున్నది. మీరు క్రీస్తుతో కూడా లోకము యొక్క మూలపాఠముల విషయమై మృతిపొందినవారైతే లోకములో బ్రదుకుచున్నట్టుగా మనుష్యుల ఆజ్ఞలను పద్ధతులను అనుసరించి – చేతపట్టుకొనవద్దు, రుచి చూడవద్దు, ముట్టవద్దు అను విధులకు మీరు లోబడనేల? అవన్నియు వాడుకొనుటచేత నశించిపోవును. అట్టివి స్వేచ్ఛారాధన విషయములోను, వినయ విషయములోను దేహశిక్ష విషయములోను జ్ఞానరూపకమైనవని యెంచబడుచున్నవేగాని, శరీరేచ్ఛా నిగ్రహ విషయములో ఏ మాత్రమును ఎన్నిక చేయదగినవి కావు.

## 8.4. మీ స్వాతంత్ర్యము నందు స్థిరముగా నిలువబడుడి

గలతీ 5:1

**ఈ స్వాతంత్ర్యము అనుగ్రహించి, క్రీస్తు మనలను స్వతంత్రులనుగా చేసి యున్నాడు. కాబట్టి మీరు స్థిరముగా నిలిచి మరల దాస్యమను కాడిక్రింద చిక్కుకొనకుడి.**

మనుష్యుల ఆజ్ఞలు, పారంపర్యాచారాలు మరియు మొదలగు వాటికి మిమ్మల్ని మీరు బానిసలుగా చేసికొనవద్దు.

## 8.5. మీ స్వాతంత్ర్యమును దుర్వినియోగ పరచకుడి

గలతీ 5:13,14

**సహోదరులారా, మీరు స్వతంత్రులుగా ఉండుటకు పిలువబడితిరి. అయితే ఒక మాట, ఆ స్వాతంత్ర్యమును శారీరక క్రియలకు హేతువు చేసికొనక, ప్రేమ కలిగినవారై యొకనికొకడు దాసులై యుండుడి. ధర్మశాస్త్రమంతయు నిన్నువలె నీ పొరుగు వానిని ప్రేమించుము అను ఒక్క మాటలో సంపూర్ణమై యున్నది.**

రోమా 13:1-7

**ప్రతివాడును పై అధికారులకు లోబడి యుండవలెను; ఏలయనగా దేవుని వలన కలిగినది తప్ప మరి ఏ అధికారమును లేదు; ఉన్న అధికారములు దేవుని వలననే నియమింపబడి యున్నవి. కాబట్టి అధికారమును ఎదిరించువాడు దేవుని నియమమును ఎదిరించుచున్నాడు; ఎదిరించువారు తమ మీదికి తామే శిక్ష తెచ్చుకొందురు. ప్రభుత్వము చేయువారు చెడ్డ కార్యములకే గాని మంచి కార్యములకు భయంకరులు కారు; నీకు మేలు కలుగుటకు అధికారులు దేవుని పరిచారకులు; వారికి భయపడక ఉండకోరితివా, మేలు చేయుము, అప్పుడు వారిచేత మెప్పు పొందుదువు. నీవు చెడ్డది చేసిన యెడల భయపడుము, వారు ఊరకయే ఖడ్గము ధరింపరు; కీడు చేయువాని మీద ఆగ్రహము చూపుటకై వారు ప్రతికారము చేయు దేవుని పరిచారకులు. కాబట్టి ఆగ్రహ భయమును బట్టి మాత్రము కాక మనస్సాక్షిని బట్టియు లోబడియుండుట ఆవశ్యకము. ఏలయనగా వారు దేవుని సేవకులై యుండి యెల్లప్పుడు ఈ సేవయందే పని కలిగియుందురు. ఇందుకే గదా మీరు పన్ను కూడా చెల్లించుచున్నారు? కాబట్టి యెవనికి పన్నో వానికి పన్నును, ఎవనికి సుంకమో వానికి సుంకమును చెల్లించుడి. ఎవని యెడల భయముండవలెనో వాని యెడల భయమును, ఎవని యెడల సన్మానముండవలెనో వానియెడల సన్మానమును కలిగియుండి, అందరికిని వారివారి ఋణములను తీర్చుడి.**

ఎఫెసీ 6:5-9

దాసులారా, యథార్థమైన హృదయము గలవారై భయముతోను, వణకుతోను క్రీస్తునకు వలె శరీర విషయమై మీ యజమానులైన వారికి విధేయులై యుండండి మనుష్యులను సంతోషపెట్టువారు చేయునట్లు కంటికి కనబడుటకే కాక, క్రీస్తు దాసులమని యెరిగి, దేవుని చిత్తమును మనఃపూర్వకముగా జరిగించుచు మనుష్యులకు చేసినట్టు కాక ప్రభువునకు చేసినట్టే యిష్టపూర్వకముగా సేవచేయుడి. దాసుడైనను స్వతంత్రుడైనను మీలో ప్రతివాడును ఏ సత్కార్యము చేయునో దాని ఫలము ప్రభువు వలన పొందునని మీరెరుగుదురు. యజమానులారా, మీకును వారికిని యజమానుడైనవాడు పరలోకమందున్నాడనియు, ఆయనకు పక్షపాతము లేదనియు ఎరిగినవారై, వారిని బెదిరించుట మాని, ఆ ప్రకారమే వారి యెడల ప్రవర్తించుడి.

కొలస్సీ 3:22-25

దాసులారా, మనుష్యులను సంతోషపెట్టువారైనట్టు కంటికి కనబడవలెనని కాక, ప్రభువునకు భయపడుచు శుద్ధాంతఃకరణగలవారై, శరీరమును బట్టి మీ యజమానులైన వారికి అన్ని విషయములలో విధేయులై యుండుడి. ప్రభువు వలన స్వాస్థ్యమును ప్రతిఫలముగా పొందుదమని యెరుగుదురు గనుక, మీరేమి చేసినను అది మనుష్యుల నిమిత్తము కాక ప్రభువు నిమిత్తమని మనస్ఫూర్తిగా చేయుడి, మీరు ప్రభువైన క్రీస్తునకు దాసులై యున్నారు. అన్యాయము చేసిన వానికి తాను చేసిన అన్యాయము కొలది మరల లభించును, పక్షపాతముండదు.

## 8:6. మీ స్వాతంత్ర్యమును జ్ఞాన పూర్వకముగా వినియోగించుడి.

రోమా 14:1-9

విశ్వాసము విషయమై బలహీనుడైన వానిని చేర్చుకొనుడి, అయినను సంశయములను తీర్చుటకు వాదములను పెట్టుకొనవద్దు. ఒకడు సమస్తమును తినవచ్చునని నమ్ముచున్నాడు, మరియొకడు బలహీనుడై యుండి కూరగాయలనే తినుచున్నాడు. తినువాడు తిననివాని తృణీకరింపకూడదు, తిననివాడు తినిని వానికి తీర్పు తీర్చకూడదు; ఏలయనగా దేవుడతనిని చేర్చుకొనెను. పరుని సేవకునికి తీర్పు తీర్చుటకు నీవెవడవు? అతడు నిలిచియుండుటయైనను పడియుండుటయైనను అతని సొంత యజమానుని పనియే; అతడు నిలుచును, ప్రభువు అతనిని నిలువబెట్టుటకు శక్తిగలవాడు. ఒకడు ఒక దినము కంటే మరియొక దినము మంచిదని యెంచుచున్నాడు. మరియొకడు ప్రతిదినము సమానముగా ఎంచుచున్నాడు; ప్రతివాడు తనమట్టుకు తానే తన మనస్సులో రూఢిపరచుకొనవలెను. దినమును లక్ష్యపెట్టువాడు ప్రభువు కోసమే లక్ష్యపెట్టుచున్నాడు; తినువాడు దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాడు గనుక ప్రభువు కోసమే తినుచున్నాడు. తిననివాడు ప్రభువు కోసమే తినుట మాని, దేవునికి

కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాడు. మనలో ఎవడును తన కోసమే బ్రదుకడు, ఎవడును తన కోసమే చనిపోడు. మనము బ్రదికినను ప్రభువు కోసమే బ్రదుకుచున్నాము; చనిపోయినను ప్రభువు కోసమే చనిపోవుచున్నాము. కాబట్టి మనము బ్రదికినను, చనిపోయినను ప్రభువు వారమై యున్నాము. తాను మృతులకును, సజీవులకును ప్రభువై యుండుటకు ఇందు నిమిత్తమే గదా క్రీస్తు చనిపోయి మరల బ్రదికెను.

1 కొరింథీ 8:1-13

విగ్రహములకు బలిగా అర్పించిన వాటి విషయము:- మనమందరము జ్ఞానము గలవారమని యెరుగుదుము. జ్ఞానము ఉప్పొంగజేయును గాని ప్రేమ క్షేమాభివృద్ధి కలుగజేయును. ఒకడు తనకేమైనను తెలియుననుకొని యుంటే తాను తెలిసికొనవలసినట్టు ఇంకను ఏమియు తెలిసికొనువాడు కాడు. ఒకడు దేవుని ప్రేమించిన యెడల అతడు దేవునికి ఎరుకైనవాడే. కాబట్టి విగ్రహములకు బలిగా అర్పించిన వాటిని తినుట విషయము:- లోకమందు విగ్రహము వట్టిదనియు, ఒక్కడే దేవుడు తప్ప వేరొక దేవుడు లేడనియు ఎరుగుదుము. దేవతలనబడిన వారును ప్రభువులనబడిన వారును అనేకులున్నారు. ఆకాశమందైనను, భూమిమీదనైనను దేవతలనబడినవి యున్నను, మనకు ఒక్కడే దేవుడున్నాడు. ఆయన తండ్రి; ఆయన నుండి సమస్తమును కలిగెను; ఆయన నిమిత్తము మనమున్నాము. మరియు మనకు ప్రభువు ఒక్కడే; ఆయన యేసుక్రీస్తు; ఆయన ద్వారా సమస్తమును కలిగెను; మనము ఆయన ద్వారా కలిగినవారము. అయితే అందరియందు ఈ జ్ఞానములేదు. కొందరిదివరకు విగ్రహమును ఆరాధించిన వారు గనుక తాము భుజించు పదార్థములు విగ్రహమునకు బలి యియ్యబడినవని యెంచి భుజించుదురు; ఇందువలన వారి మనస్సాక్షి బలహీనమైనదై అపవిత్రమగుచున్నది. భోజనమును బట్టి దేవుని యెదుట మనము మెప్పుపొందము; తినకపోయినందున మనకు తక్కువ లేదు, తినినందున మనకు ఎక్కువలేదు. అయినను మీకు కలిగియున్న యీ స్వాతంత్ర్యము వలన బలహీనులకు అభ్యంతరము కలుగకుండ చూచుకొనుడి. ఏలయనగా జ్ఞానము గల నీవు విగ్రహాలయమందు భోజనపంక్తిని కూర్చుండగా ఒకడు చూచిన యెడల బలహీనమైన మనస్సాక్షిగల అతడు విగ్రహములకు బలియియ్యబడిన పదార్థములను తినుటకు ధైర్యము తెచ్చుకొనును గదా? అందువలన ఎవని కొరకు క్రీస్తు చనిపోయెనో ఆ బలహీనుడైన ఆ నీ సహోదరుడు నీ జ్ఞానమును బట్టి నశించును. ఈలాగు సహోదరులకు విరోధముగా పాపము చేయుట వలనను, వారి బలహీనమైన మనస్సాక్షిని నొప్పించుట వలనను, మీరు క్రీస్తునకు విరోధముగా పాపము చేయువారగు చున్నారు. కాబట్టి భోజన పదార్థము వలన నా సహోదరునికి అభ్యంతరము కలిగిన యెడల, నా సహోదరునికి అభ్యంతరము కలుగజేయకుండుటకై నేనెన్నటికిని మాంసము తినను.

1 కొరింథీ 9:19-23

**నేను అందరి విషయము స్వతంత్రుడనై యున్నను. ఎక్కువ మందిని సంపాదించి కొనుటకై అందరికిని నన్ను నేనే దాసునిగా చేసికొంటిని. యూదులను సంపాదించికొనుటకు యూదులకు యూదునివలె ఉంటిని. ధర్మశాస్త్రమునకు లోబడిన వారిని సంపాదించికొనుటకు నేను ధర్మశాస్త్రమునకు లోబడినవాడను కాకపోయినను, ధర్మశాస్త్రమునకు లోబడినవానివలె ఉంటిని. దేవుని విషయమై ధర్మశాస్త్రము లేనివాడను కానుగాని క్రీస్తు విషయమై ధర్మశాస్త్రమునకు లోబడినవాడను. అయినను ధర్మశాస్త్రము లేనివారిని సంపాదించుకొనుటకు ధర్మశాస్త్రము లేనివారికి ధర్మశాస్త్రము లేనివానివలె ఉంటిని. బలహీనులను సంపాదించుకొనుటకు బలహీనులకు బలహీనుడనైతిని. ఏ విధముచేతనైనను కొందరిని రక్షింపవలెనని అందరికి అన్ని విధముల వాడనై యున్నాను. మరియు నేను సువార్తలో వారితో పాలివాడనగుటకై దాని కొరకే సమస్తమును చేయుచున్నాను.**

# 9

# ఆయన శరీరము యొక్క భాగము

## 9.1. ఆయన శరీరమందు ఒక్కటిగా ఉన్నాము:

రోమా 12:4-8

**ఒక్క శరీరములో మనకు అనేక అవయవములుండినను, ఈ అవయవములన్నిటికిని ఒక్కటే పని యేలాగు ఉండదో, ఆలాగే అనేకులమైన మనము క్రీస్తులో ఒక్క శరీరముగా ఉండి, ఒకనికొకరము ప్రతేకముగా అవయవములమై యున్నాము. మనకనుగ్రహింపబడిన కృప చొప్పున వేవ్వేరు కృపావరములు కలిగినవారమై యున్నాము గనుక ప్రవచన వరమైతే విశ్వాస పరిమాణము చొప్పున ప్రవచింతము; పరిచర్యయైతే పరిచర్యలోను, బోధించువాడైతే బోధించుటలోను, హెచ్చరించువాడైతే హెచ్చరించుటలోను పని కలిగియుందము. పంచిపెట్టువాడు శుద్ధ మనస్సుతోను, పైవిచారణ చేయువాడు జాగ్రత్తతోను, కరుణించువాడు సంతోషముతోను పని జరిగింపవలెను.**

మనము క్రీస్తునందుండుట అనునది ఆయన యందున్న మిగిలిన వారందరితో మనల్ని ఒక్కటిగా చేసింది.

రోమా 12:5 (యామ్ప్లిఫైయిడ్ బైబిల్) – అలాగే అనేకులమైన మనము, క్రీస్తులో (మెస్సియలో) ఒక్క శరీరముగా ఉండి మరియు ఒకనికొకరము ప్రత్యేకముగా అవయవములమై యున్నాము (ఒకరిపై మరియొకరు పరస్పరముగా ఆధారపడి యున్నారు).

## 9.2. ఏ మాత్రమును బేధము లేదు

గలతీ 3:27,28

**క్రీస్తు లోనికి బాప్తీస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించుకొని యున్నారు. ఇందులో యూదుడని గ్రీసు దేశస్థుడని లేదు, దాసుడని స్వతంత్రుడని లేదు, పురుషుడని స్త్రీ అని లేదు; యేసుక్రీస్తునందు మీరందరు ఏకముగా ఉన్నారు.**

కొలస్సీ 3:11

**ఇట్టి వారిలో గ్రీసు దేశస్థుడని, యూదుడని భేదములేదు; సున్నతి పొందుటయని సున్నతి పొందకపోవుటయని భేదములేదు; పరదేశియని, సిథియనుడని దాసుడని స్వతంత్రుడని లేదుగాని, క్రీస్తే సర్వమును అందరిలో ఉన్నవాడునై యున్నాడు.**

క్రీస్తునందు మన గుర్తింపు—మన వంశము, సమాజము లేక స్త్రీ మరియు పురుషుడు అనే గుర్తింపు లన్నిటినీ మించినది. వంశం, సమాజ స్థితి లేక స్త్రీ, పురుషుడు అనేవి మనల్ని వేరు చేయలేవు.

ఎఫెసీ 1:10

**ఈ సంకల్పమును బట్టి ఆయన పరలోకములో ఉన్నవే గాని, భూమిమీద ఉన్నవే గాని, సమస్తమును క్రీస్తునందు ఏకముగా సమకూర్చవలెనని తనలో తాను నిర్ణయించుకొనెను.**

ఎఫెసీ 3:6

**ఈ మర్మమేదనగా - అన్యజనులు సువార్తవలన క్రీస్తుయేసు నందు యూదులతో పాటు సమానవారసులును, ఒక శరీరమందలి సాటి అవయవములును, వాగ్దానములో పాలివారలునై యున్నారనునదియే.**

## 9.3. పరస్పర ఆధారపడుట

1 కొరింథీ 12:12-27

**ఏలాగు శరీరము ఏకమై యున్నను అనేకమైన అవయవములు కలిగియున్నదో, యేలాగు శరీరము యొక్క అవయవములన్నియు అనేకములై యున్నను ఒక్క శరీరమై యున్నవో, ఆలాగే క్రీస్తు ఉన్నాడు. ఏలాగనగా, యూదులమైనను, గ్రీసు దేశస్థులమైనను, దాసులమైనను స్వతంత్రులమైనను, మనమందరము ఒక్క శరీరములోనికి ఒక్క ఆత్మయందే బాప్తిస్మము పొందితిమి. మనమందరము ఒక్క ఆత్మను పానము చేసిన వారమైతిమి. శరీర మొక్కటే అవయవముగా ఉండక అనేకమైన అవయవములుగా ఉన్నది. నేను చెయ్యి కాను గనుక శరీరములోని దానను కానని పాదము చెప్పినంత మాత్రమున శరీరములోనిది కాకపోలేను. మరియు - నేను కన్ను కాను గనుక శరీరములోని దానను కానని చెవి చెప్పినంత మాత్రమున శరీరములోనిది కాకపోలేదు. శరీరమంతయు కన్నయితే వినుట ఎక్కడ? అంతయు వినుటయైతే వాసన చూచుట ఎక్కడ? అయితే దేవుడు అవయవములలో ప్రతి దానిని తన చిత్త ప్రకారము శరీరములో నుంచెను. అవన్నియు ఒక్క అవయవమైతే శరీరమెక్కడ? అవయవములు అనేకములైనను శరీర మొక్కటే. గనుక కన్ను చేతితో నీవు నాకక్కరలేదని చెప్పజాలదు. తల పాదములతో మీరు నాకక్కరలేదని చెప్పజాలదు. అంతేకాదు, శరీరము యొక్క అవయవములలో ఏవి మరి బలహీనములుగా కనబడునో అవి మరి అవశ్యములే. శరీరములో ఏ అవయవములు ఘనతలేనివని తలంతుమో ఆ అవయవములను మరి ఎక్కువగా ఘనపరచుచున్నాము. సుందరములు కాని మన అవయవములకు ఎక్కువైన సౌందర్యము కలుగును. సుందరములైన మన అవయవములకు ఎక్కువ సౌందర్యమక్కరలేదు. అయితే శరీరములో వివాదము లేక, అవయవములు ఒక దాని నొకటి ఏకముగా**

**పరామర్శించులాగున, దేవుడు తక్కువ దానికే ఎక్కువ ఘనత కలుగజేసి శరీరమును అమర్చియున్నాడు. కాగా ఒక అవయవము శ్రమపడునప్పుడు అవయవములన్నియు దానితో కూడా శ్రమపడును; ఒక అవయవము ఘనత పొందునప్పుడు అవయవములన్నియు దానితో కూడా సంతోషించును. అటువలె, మీరు క్రీస్తు యొక్క శరీరమై యుండి వేరువేరుగా అవయవములై యున్నారు. మీరు క్రీస్తు యొక్క శరీరమై యుండి వేరువేరుగా అవయవములై యున్నారు.**

క్రీస్తునందు మన గుర్తింపు మన స్వాభావిక గుర్తింపుకు మించినది. మనం ఒకరిపై మరియొకరము ఆధారపడినవారము. మనలో ప్రతి ఒక్కరు ఒక పనిని కలిగియున్నారు. మనము ప్రతి సభ్యుడ్ని గౌరవించాలి. మరియు మర్యాద పూర్వకముగా చూడాలి. ఘనత నొందని వారికి దేవుడు గొప్ప ఘనత నిచ్చెను.

1పేతురు 5:14

**క్రీస్తునందున్న మీకందరికిని సమాధానము కలుగును గాక. ఆమెన్.**

క్రీస్తుయేసు నందున్న ఇతరులను మనము గుర్తిస్తాము.

## 9.4. మనము సామూహికముగా క్రీస్తును కనపరుస్తాము:

ఎఫెసీ 1:22,23

**మరియు సమస్తమును ఆయన పాదముల క్రింద ఉంచి, సమస్తముపైని ఆయనను సంఘమునకు శిరస్సుగా నియమించెను. ఆ సంఘము ఆయన శరీరము; సమస్తమును పూర్తిగా నింపుచున్న వాని సంపూర్ణతయై యున్నది.**

ఎఫెసీ 1:23 (యామ్ప్లిఫైడ్ బైబిల్)

**ఆ సంఘము ఆయన శరీరము: సమస్తమును పూర్తిగా నింపుచున్న వాని సంపూర్ణతయై యున్నవి (సమస్తమును సర్వమును తనతో నింపే ఆయన మరియు సమస్తమును పరిపూర్ణపరిచే ఆయన యొక్క సర్వసంపూర్ణత ఆ శరీరమందు నివసించుచున్నది).**

మనమందరమూ కలసి సామూహికముగా క్రీస్తును లోకానికి కనపరచు చున్నాము. ఇక్కడ భూమిపై మనమాయన శరీరమై యున్నాము.

## 9.5. మనమందరము కలసి దేవుని నివాస స్థలముగా కట్టబడుచున్నాము:

ఎఫెసీ 2:21,22

**ప్రతి కట్టడమును ఆయనలో చక్కగా అమర్చబడి ప్రభువునందు పరిశుద్ధమైన దేవాలయమగుటకు వృద్ధిపొందుచున్నది. ఆయనలో మీరు కూడా ఆత్మమూలముగా దేవునికి**

**నివాసస్థలమై యుండుటకు కట్టబడుచున్నారు.**

1పేతురు 2:5

**యేసుక్రీస్తు ద్వారా దేవునికి అనుకూలములగు ఆత్మ సంబంధమైన బలుల నర్పించుటకు పరిశుద్ధ యాజకులుగా ఉండునట్లు, మీరును సజీవమైన రాళ్లవలె నుండి ఆత్మ సంబంధమైన మందిరముగా కట్టబడుచున్నారు.**

మనము భూమిపై దేవుని నివాస స్థలమై యున్నాము. యేసుక్రీస్తు ద్వారా దేవునికి అంగీకారమైన ఆత్మీయ బలులను మనము అర్పించాలి.

## 9.6. స్థానిక సంఘములు క్రీస్తు నందున్నవి:

గలతీ 1:22

**క్రీస్తునందున్న యూదయ సంఘముల వారికి నా ముఖ పరిచయము లేకుండెను.**

1 థెస్స 2:14

**అవును సహోదరులారా, మీరు యూదయలో క్రీస్తుయేసు నందున్న దేవుని సంఘములను పోలి నడుచుకొనిన వారైతిరి. వారు యూదుల వలన అనుభవించినట్టి శ్రమలే మీరును మీ సొంత దేశస్థుల వలన అనుభవించితిరి.**

# 10
# ఆయన యందున్న మన స్వాస్థ్యము

ఎఫెసీ 1:11,12

**మరియు క్రీస్తునందు ముందుగా నిరీక్షించిన మనము తన మహిమకు కీర్తి కలుగజేయ వలెనని, దేవుడు తన చిత్తప్రకారమైన సంకల్పమును బట్టి మనలను ముందుగా నిర్ణయించి, ఆయన యందు స్వాస్థ్యముగా ఏర్పరచెను. ఆయన తన చిత్తానుసారముగా చేసిన నిర్ణయము చొప్పున సమస్త కార్యములను జరిగించుచున్నాడు.**

స్వాస్థ్యము – వేరొకరికి పిత్రార్జితముగా, ఆస్థిగా ఇచ్చుట.

మన ద్వారా ఆయనకు కృతజ్ఞతా స్తుతులు చెల్లింపబడునట్లు దేవుడు ఈ ఆస్తిని మనకిచ్చెను.

ఇక్కడ ఉన్న విభిన్న అంశాలను మన "స్వాస్థ్యము" యొక్క పట్టికలో చేర్చవచ్చు. దేవుని శ్రేష్ఠమైన ఈవులు, క్రీస్తునందు మనకివ్వబడిన ఆయన సమృద్ధియైన కృప మరియు జ్ఞానము.

## 10.1. దేవుని పిల్లలము:

గలతీ 3:26

**యేసుక్రీస్తు నందు మీరందరు విశ్వాసము వలన దేవుని కుమారులై యున్నారు.**

## 10.2. జీవమును గూర్చిన వాగ్దానము:

2 తిమోతి 1:1

**క్రీస్తుయేసు నందున్న జీవమును గూర్చిన వాగ్దానమును బట్టి దేవుని చిత్తము వలన క్రీస్తుయేసు అపోస్తలుడైన పౌలు ప్రియ కుమారుడగు తిమోతికి శుభమని చెప్పి వ్రాయునది.**

1 యోహాను 5:20

**మనము సత్యవంతుడైన వానిని ఎరుగవలెనని దేవుని కుమారుడు వచ్చి మనకు వివేకమనుగ్రహించి యున్నాడని యెరుగుదుము. మనము దేవుని కుమారుడైన యేసుక్రీస్తు నందున్న వారమై సత్యవంతుని యందున్నాము. ఆయనే నిజమైన దేవుడును నిత్యజీవమునై యున్నాడు.**

## 10.3. క్రీస్తు తోడి వారసులము:

రోమా 8:17

**మనము పిల్లలమైతే వారసులము, అనగా దేవుని వారసులము; క్రీస్తుతో కూడా మహిమపొందుటకు ఆయనతో శ్రమపడిన యెడల, క్రీస్తుతోడి వారసులము.**

దేవుని వారసులు అనగా దేవుడు తన ప్రజలకు ఇచ్చే స్వాస్థ్యములో పాలిభాగస్థులుగా ఉందుమని అర్థము. మనము క్రీస్తునందున్నాము మరియు మనమాయన మహిమ యందు మరియు ఆయన స్వాస్థ్యమందు పాలివారముగా ఉంటాము.

కొలస్సీ 1:12

**తేజోవాసులైన పరిశుద్ధుల స్వాస్థ్యములో పాలివారమగుటకు మనలను పాత్రులనుగా చేసిన తండ్రికి మీరు కృతజ్ఞతా స్తుతులు చెల్లింపవలెననియు...**

అపోస్తలుల కార్యములు 20 : 32

**ఇప్పుడు దేవునికిని ఆయన కృపావాక్యమునకును మిమ్మును అప్పగించుచున్నాను. ఆయన మీకు క్షేమాభివృద్ధి కలుగజేయుటకును, పరిశుద్ధ పరచబడిన వారందరిలో స్వాస్థ్య మనుగ్రహించుటకును శక్తిమంతుడు.**

## 10.4. క్రీస్తు నందున్న దేవుని ప్రేమ:

రోమా 8:35-39

**క్రీస్తు ప్రేమనుండి మనలను ఎడబాపు వాడెవడు? శ్రమయైనను, బాధయైనను, హింసయైనను, కరవైనను, వస్త్రహీనతయైనను ఉపద్రవమైనను, ఖడ్గమైనను, మనలను ఎడబాపునా? ఇందును గూర్చి వ్రాయబడినదేమనగా-నిన్ను బట్టి దినమెల్ల మేము వధింపబడిన వారము వధకు సిద్ధమైన గొఱ్ఱెలమని మేము ఎంచబడిన వారము. అయినను మనలను ప్రేమించిన వాని ద్వారా మనము వీటన్నిటిలో అత్యధిక విజయము పొందుచున్నాము. మరణమైనను, జీవమైనను, దేవదూతలైనను, ప్రధానులైనను, ఉన్నవియైనను, రాబోవునవియైనను, అధికారులైనను, ఎత్తయినను, లోతైనను సృష్టింపబడిన మరి ఏదైనను, మన ప్రభువైన క్రీస్తుయేసు నందలి దేవుని ప్రేమనుండి మనలను ఎడబాపనేరవని రూఢిగా నమ్ముచున్నాను.**

యోహాను 17:23

**వారియందు నేనును నాయందు నీవును ఉండుట వలన వారు సంపూర్ణులుగా చేయబడి యేకముగా ఉన్నందున నీవు నన్ను పంపితివనియు, నీవు నన్ను ప్రేమించినట్టే**

**వారిని కూడా ప్రేమించితిననియు, లోకము తెలిసికొనునట్లు నాకు అనుగ్రహించిన మహిమను వారికి ఇచ్చితిని.**

తండ్రి యేసును ప్రేమించు చున్నట్లుగానే ఆయన మనల్ని కూడా ప్రేమించుచున్నాడు. ఇదొక ఆశ్చర్య చకితమైన సత్యం!

## 10.5. ఆత్మచేత ముద్రించబడితిమి:

ఎఫెసీ 1:13,14

**మీరును సత్యవాక్యమును, అనగా మీ రక్షణ సువార్తను విని క్రీస్తునందు విశ్వాసముంచి, వాగ్దానము చేయబడిన ఆత్మచేత ముద్రింపబడితిరి. దేవుని మహిమకు కీర్తి కలుగుటకై ఆయన సంపాదించుకొనిన ప్రజలకు విమోచనము కలుగు నిమిత్తము ఈ ఆత్మ మన స్వాస్థ్యమునకు సంచకరువుగా ఉన్నాడు.**

ముద్రించబడుట స్ఫరాగిజో (గ్రీకు) = భద్రత కొరకు లేక రక్షణ కొరకు (ఒక ప్రత్యేకమైన గురుతు లేక చిహ్నముతో) గుర్తు వేయుట.

సంచకరువు అర్‌హాబో (గ్రీకు) = కొనిన వస్తువు లేక ఆస్తికి బయానాగా ఇవ్వబడిన ధనము లేక సంబంధిత ప్రమాణము, ధృఢమైన నిశ్చయత.

## 10.6. క్రీస్తునందు భద్రపరచబడితిమి:

యూదా 1:1

**యేసుక్రీస్తు దాసుడును, యాకోబు సహోదరుడునైన యూదా, తండ్రియైన దేవునియందు ప్రేమింపబడి, యేసుక్రీస్తునందు భద్రము చేయబడి పిలువబడిన వారికి శుభమని చెప్పి వ్రాయునది.**

మనము పిలువబడ్డాము మరియు యేసుక్రీస్తునందు భద్రము చేయబడ్డాము.

భద్రము = జాగ్రత్తగా చూచుకొనుటకు, కాపాడుటకు, అలంకార రూపముగా సంరక్షించుటకు, ఒకనిని తానున్న స్థితియందు భద్రము చేయుట.

## 10.7. ఆయన యందు స్థిరపరచబడితిమి:

2 కొరింథీ 1:21

**మీతో కూడా క్రీస్తునందు నిలిచియుండునట్లుగా మమ్మును స్థిరపరచి అభిషేకించినవాడు దేవుడు.**



స్థిరపరచు = ధృఢపరచుట, నిశ్చయపరచుట, స్థిరమైన స్థితిలోనికి తెచ్చుట.

## 10.8. నిత్య సంకల్పము నందు భాగమైతిమి:

ఎఫెసీ 3:8

**దేవుడు మన ప్రభువైన క్రీస్తుయేసు నందు చేసిన నిత్యసంకల్పము చొప్పున...**

2 తిమోతి 1:9-10

**మన క్రియలను బట్టి కాక తన స్వకీయ సంకల్పమును బట్టియు, అనాది కాలముననే క్రీస్తుయేసు నందు మనకు అనుగ్రహింపబడినదియు, క్రీస్తు యేసును మన రక్షకుని ప్రత్యక్షత వలన బయలుపరచబడినదియునైన తన కృపను బట్టియు, మనలను రక్షించి పరిశుద్ధమైన పిలుపుతో ఆయన మనలను పిలిచెను.**

ఫిలిప్పీ 3:14

**క్రీస్తునందు దేవుని ఉన్నతమైన పిలుపునకు కలుగు బహుమానమును పొందవలెనని, గురియొద్దకే పరుగెత్తుచున్నాను.**

## 10.9. దేవుని జ్ఞానము:

1 కొరింథీ 1:30-31

**అయితే ఆయన మూలముగా మీరు క్రీస్తుయేసు నందున్నారు... దేవుని మూలముగా ఆయన మనకు జ్ఞానమును, నీతియు, పరిశుద్ధతయు, విమోచనము నాయెను.**

కొలస్సీ 2:3

**బుద్ధిజ్ఞానముల సర్వసంపదలు ఆయనయందే గుప్తములై యున్నవి.**

## 10.10. దేవుని యొక్క సర్వసంపూర్ణత

కొలస్సీ 1:19-20

**ఆయన యందు సర్వసంపూర్ణత నివసింపవలెననియు... తండ్రి అభీష్టమాయెను.**

కొలస్సీ 2:9-10

**ఏలయనగా దేవత్వము యొక్క సర్వపరిపూర్ణత శరీరముగా క్రీస్తునందు నివసించుచున్నది; మరియు ఆయనయందు మీరును సంపూర్ణులై యున్నారు. ఆయన సమస్త ప్రధానులకును అధికారులకును శిరస్సయి యున్నాడు.**

సర్వము ప్లెరోమా(గ్రీకు) = నింపబడుటకై ఉంచబడిన దానిని పూర్తిచేయుట (పదార్థములు, సమ్మేళన వస్తువులు, అధిక నిష్పత్తిగల అనేకమైన పదార్థములు) లేక నింపుట

సంపూర్ణత ప్లెరూ (గ్రీకు) = పూర్తి చేయుట, నిండుకొనునట్లు చేయుట, పూర్తి స్థాయి వరకు చేర్చుట, చక్కగా చేయుట (లేక నింపు, నలువైపులా నిండునట్లు చూచుట, ప్రభావితం చేయు శక్తి) తృప్తిపరచు, పొంగిపొర్లునంత వరకు నింపుట.

యోహాను 1:16

**ఆయన పరిపూర్ణతలో నుండి మనమందరము కృప వెంబడి కృపను పొందితిమి.**

మనము క్రీస్తునందు సంపూర్ణులము (పూర్తిగా నింపబడ్డాము).

ఎఫెసీ 3:14-19

**ఈ హేతువు చేత పరలోకమందును, భూమిమీదను ఉన్న ప్రతి కుటుంబము ఏ తండ్రిని బట్టి కుటుంబమని పిలువబడుచున్నదో ఆ తండ్రి యెదుట నేను మోకాళ్ళూని మీరు అంతరంగ పురుషుని యందు శక్తి గలిగి ఆయన ఆత్మ వలన బలపరచబడునట్లుగాను, క్రీస్తు మీ హృదయములలో విశ్వాసము ద్వారా నివసించునట్లుగాను, తన మహిమైశ్వర్యము చొప్పున మీకు దయచేయవలెననియు, మీరు దేవుని సంపూర్ణత యందు పూర్ణులగునట్లుగా ప్రేమయందు వేరుపారి స్థిరపడి, సమస్త పరిశుద్ధులతో కూడా దాని వెడల్పు, పొడుగు, లోతు, ఎత్తు ఎంతో గ్రహించు కొనుటకును, జ్ఞానమునకు మించిన క్రీస్తు ప్రేమను తెలిసికొనుటకును తగిన శక్తిగలవారు కావలెనని యు ప్రార్థించుచున్నాను.**

ఎఫెసీ 4:13

**పరిశుద్ధులు సంపూర్ణులగునట్లు క్రీస్తు శరీరము క్షేమాభివృద్ధి చెందుటకును, పరిచర్య ధర్మము జరుగుటకును, ఆయన కొందరిని అపోస్తలులనుగాను, కొందరిని ప్రవక్తలనుగాను, కొందరిని సువార్తికులనుగాను, కొందరిని కాపరులనుగాను ఉపదేశకులను గాను నియమించెను.**

క్రీస్తునందున్న "దేవుని సర్వ సంపూర్ణతయే" మనయందును ఉండును మరియు అది మనయందు కనపరచబడును.

ఎఫెసీ పత్రికలో నున్న "దేవుని యొక్క సర్వసంపూర్ణత" మరియు "క్రీస్తు యొక్క సంపూర్ణత" అను ఈ రెండు పదాలు పర్యాయ పదాలై యున్నవి. క్రీస్తు భూమిపై జీవించిన జీవితమే ప్రత్యక్షపరచబడిన "క్రీస్తు యొక్క సంపూర్ణతయై" యున్నది.

## 10.11. వాగ్దానములన్నీ అవును అన్నట్టుగా నున్నవి:

2 కొరింథీ 1:19-20

**మాచేత, అనగా నా చేతను సిల్వాను చేతను తిమోతి చేతను, మీలో ప్రకటింపబడిన దేవుని కుమారుడగు యేసుక్రీస్తు అవునని చెప్పి కాదనువాడై యుండలేదు గాని ఆయన**

**అవుననువాడై యున్నాడు. దేవుని వాగ్దానములు ఎన్నియైనను అన్నియు క్రీస్తునందు అవునన్నట్టుగానే యున్నవి గనుక మన ద్వారా దేవునికి మహిమ కలుగుటకై అవి ఆయన వలన నిశ్చయములై యున్నవి.**

మన ద్వారా దేవుడు మహిమపరచబడులాగున దేవుని యొక్క వాగ్దానములన్నిటి నెరవేర్పును చూసే హక్కును మనం కలిగియున్నాము.

## 10.12. ఇక కఠిన మనస్సు లేదు:

2 కొరింథీ 3:14

**మరియు వారి మనస్సులు కఠినములాయెను గనుక నేటి వరకును పాత నిబంధన చదువబడునప్పుడు, అది క్రీస్తునందు కొట్టివేయబడెనని వారికి తేటపరచబడక ఆ ముసుకే నిలిచియున్నది.**

అజ్ఞాతముగా మరియు గుప్తముగా ఉండినదిప్పుడు స్పష్టపరచబడింది. పాత నిబంధన ప్రవచనములు సంపూర్తిగా గ్రహింపబడినవి మరియు ఆయన యందు అవి నెరవేరుటను చూసాము.

## 10.13. క్రీస్తు నందున్న సరళత:

2 కొరింథీ 11:3

**సర్పము తన కుయుక్తి చేత హవ్వను మోసపరచినట్లు మీ మనస్సులును చెరుపబడి, క్రీస్తు యెడలనున్న సరళత నుండియు పవిత్రత నుండియు ఎట్లయినను తొలగిపోవునేమో అని భయపడుచున్నాను.**

సరళత హెప్లొటెస్ (గ్రీకు) = ఏకత్వము, సరళత, యదార్థత, మానసిక నిజాయితి
= నటన మరియు వేషదారణ నుండి విమోచింపబడిన ఒకని గుణశీలము
= స్వార్థప్రియులు కాక ధాతృత్వముచే తెరువబడిన హృదయమును కనపరచుట

1 తిమోతి 1:14

**మరియు మన ప్రభువు యొక్క కృపయు, క్రీస్తుయేసు నందున్న విశ్వాసమును, ప్రేమయు, అత్యధికముగా విస్తరించెను.**

2తిమోతి 1:13

**క్రీస్తుయేసు నందుంచ వలసిన విశ్వాస ప్రేమలు కలిగినవాడవై, నీవు నా వలన వినిన హితవాక్య ప్రమాణమును గైకొనుము.**

క్రీస్తునందు జీవితం సరళమైనది. క్రీస్తునందున్న ప్రేమ మరియు విశ్వాసమునందు చక్కగా నడచుకుందాము.

## 10.14. “అబ్రహాము” నిబంధన యొక్క వారసుడు:

గలతీ 3:16,17,29

**అబ్రహామునకును అతని సంతానమునకును వాగ్దానములు చేయబడెను; ఆయన అనేకులను గూర్చి అన్నట్టు-సంతానములకును అని చెప్పక ఒకని గూర్చి అన్నట్టే నీ సంతానమునకును అనెను; ఆ సంతానము క్రీస్తు. నేను చెప్పునదేమనగా- నాలుగు వందల ముప్పది సంవత్సరములైన తరువాత వచ్చిన ధర్మశాస్త్రము, వాగ్దానమును నిరర్థకము చేయునంతగా పూర్వమందు దేవునిచేత స్థిరపరచబడిన నిబంధనను కొట్టివేయదు. మీరు క్రీస్తు సంబంధులైతే ఆ పక్షమందు అబ్రహాము యొక్క సంతానమై యుండి వాగ్దాన ప్రకారము వారసులై యున్నారు.**

అబ్రహాముకు చేయబడిన ఆశీర్వాదములు అబ్రహాము యొక్క నిబంధనలో భాగమై యున్నవి, నేడు ఆ నిబంధన మనది.

- అన్నిటిలోను ఆశీర్వాదము - జీవితము యొక్క అన్ని పరిధుల లోనికిని (ఆది 12:1-3; ఆది 24:1,35; ద్వితియోపదేశకాండము 8:18).
- అనేక జనములకు దీవెన కరముగా ఉండుట కొరకై ఆశీర్వదించబడుట (ఆది 12:1-3).
- విశ్వాసము ద్వారా కలుగు నీతి (రోమా 4:3).
- దేవునితో స్నేహము (యాకోబు 2:23).
- శత్రువులపై విజయము (ఆది 22:16,17).

## 10.15. బలపరచు కృప:

2తిమోతి 2:1

**నా కుమారుడా, క్రీస్తుయేసునందున్న కృపచే బలవంతుడవు కమ్ము**

## 10.16. పునరుత్థానము:

1 కొరింథీ 15:22

**ఆదామునందు అందరు ఏలాగు మృతిపొందుచున్నారో, ఆలాగుననే క్రీస్తునందు అందరు బ్రదికింపబడుదురు.**

1 థెస్స 4:16

**ఆర్భాటముతోను, ప్రధాన దూత శబ్దముతోను, దేవుని బూరతోను పరలోకము నుండి ప్రభువు దిగివచ్చును; క్రీస్తు నందుండి మృతులైన వారు మొదట లేతురు.**

## 11

# క్రీస్తునందు జీవితాన్ని జీవించుట

2 కొరింథీ 5:17,18

**కాగా ఎవడైనను క్రీస్తునందున్న యెడల వాడు నూతన సృష్టి; పాతవి గతియించెను, ఇదిగో క్రొత్తవాయెను; సమస్తమును దేవుని వలననైనవి; ఆయన మనలను క్రీస్తు ద్వారా తనతో సమాధాన పరచుకొని, ఆ సమాధానపరచు పరిచర్యను మాకు అనుగ్రహించెను.**

మనము క్రీస్తు నందుంచిన సామాన్యమైన విశ్వాసమును బట్టి దేవుడు మనల్ని క్రీస్తుతో ఐక్యతలోనికి తెచ్చి- ఈ ఆశ్చర్య క్రియలన్నిటిని మనలోని, మనకు, మన కొరకు జరిగించెను. దేవుడు మన కొరకు క్రీస్తునందు జరిగించిన వన్నీ ఆత్మీయ వాస్తవాలు- ఆత్మీయ సత్యములు, యదార్థమైనవి. దానికి మనము ఇంకేమి కలుపవలసిన అవసరత లేదు.

హెబ్రీ 13:20-21

**...దేవుడు, యేసుక్రీస్తు ద్వారా తన దృష్టికి అనుకూలమైన దానిని మనలో జరిగించుచు, ప్రతి మంచి విషయములోను తన చిత్త ప్రకారము చేయుటకు మిమ్మును సిద్ధపరచును గాక. యేసుక్రీస్తుకు యుగయుగములకు మహిమ కలుగును గాక ఆమెన్.**

యేసుక్రీస్తు ద్వారా దేవుడు మనయందు క్రియ చేయుచున్నాడు !

### కొన్ని ముఖ్యమైన ప్రశ్నలు :

- దేవుడు క్రీస్తునందు నా కొరకు జరిగించిన మరియు అనుగ్రహించిన వాటితో నేనేమి చేయవలెనని ఆయన కోరుచున్నాడు?
- క్రీస్తునందు జీవితాన్ని జీవించుటకుగాను నేనేమి చేయాలి?
- క్రీస్తుతో నా ఐక్యతను ఏలా భయటకు తీసుకొని వచ్చి జీవించగలను?
- క్రీస్తు నందు దేవుడు నా కొరకు ఏమి చేసెనో దానిని నా అనుదిన జీవితంలో ఏలా అనుభవించగలను?

కొలస్సీ 2:6-10

**కావున మీరు ప్రభువైన క్రీస్తుయేసును అంగీకరించిన విధముగా ఆయన యందు వేరుపారిన వారై, యింటివలెన కట్టబడుచు, మీరు నేర్చుకొనిన ప్రకారముగా విశ్వాసమందు స్థిరపరచబడుచు, కృతజ్ఞతాస్తుతులు చెల్లించుట యందు విస్తరించుచు, ఆయన యందుండి నడుచుకొనుడి.**

**ఆయనను అనుసరింపక మనుష్యుల పారంపర్యాచారమును, అనగా ఈ లోకసంబంధమైన మూలపాఠములను అనుసరించి మోసకరమైన నిరర్థక తత్వ్‌జ్ఞానముచేత మిమ్మును చెరపట్టుకొని పోవువాడెవడైన ఉండునేమో అని జాగ్రత్తగా ఉండుడి. ఏలయనగా దేవత్వము యొక్క సర్వపరిపూర్ణత శరీరముగా క్రీస్తునందు నివసించుచున్నది; మరియు ఆయన యందు మీరును సంపూర్ణులై యున్నారు; ఆయన సమస్త ప్రధానులకును అధికారులకును శిరస్సయి యున్నాడు.**

## 11.1. ఆయన యందు నడుచుకొనుడి:

కొలస్సీ 2:6 (యామ్ప్లిఫైడ్ బైబిల్)

**ఆయనతో ఐక్యతతోను మరియు అంగీకారముతోను (మీ జీవితములను క్రమముగాను మరియు చక్కని ప్రవర్తనతోను) నడుచుకొనుడి.**

నడుచుట పెరిప్యాటియో(గ్రీకు) = జీవించుట కొరకు, పాదములతో చుట్టు ప్రక్కలంతా తొక్కడం, తనను తాను ఒక దేశము నుండి బహిష్కరించుకొని, వెళ్ళిపోవుట, వెంబడించుట, ఒక విషయముతో నింపబడుట.

అపో.కా. 17:28

**మనమాయన యందు బ్రదుకుచున్నాము, చలించుచున్నాము, ఉనికి కలిగియున్నాము. అటువలె—మనమాయన సంతానమని మీ కవీశ్వరులలో కొందరును చెప్పుచున్నారు.**

1 యోహాను 2:5,6

**ఆయన వాక్యము ఎవడు గైకొనునో వానిలో దేవుని ప్రేమ నిజముగా పరిపూర్ణమాయెను; ఆయన యందు నిలిచియున్న వాడనని చెప్పుకొనువాడు ఆయన ఏలాగు నడుచుకొనెనో ఆలాగే తానును నడుచుకొన బద్ధుడై యున్నాడు. మనమాయనయందున్నామని దీనివలన తెలిసికొనుచున్నాము.**

యేసు తండ్రితో నున్న ఐక్యతలో నడచినట్లుగా మనము కూడా క్రీస్తుతో నున్న ఐక్యత యందు నడుచుకొనవలెను.

యోహాను 5:19,20

**కాబట్టి యేసు వారికి ఇట్లు ప్రత్యుత్తరమిచ్చెను – తండ్రి యేది చేయుట కుమారుడు చూచునో, అదే కాని తనంతట తాను ఏదియు చేయనేరడు; ఆయన వేటిని చేయునో, వాటినే కుమారుడును ఆలాగే చేయును. తండ్రి, కుమారుని ప్రేమించుచు, తాను చేయు వాటినెల్లను ఆయనకు అగపరచుచున్నాడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను. మరియు**

**మీరు ఆశ్చర్యపడునట్లు వీటికంటే గొప్ప కార్యములను ఆయనకు అగపరచును.**

యోహాను 8:28,29

**కావున యేసు - మీరు మనుష్య కుమారుని పైకెత్తినప్పుడు నేనే ఆయనననియు, నా అంతట నేనే యేమియు చేయక, తండ్రి నాకు నేర్పినట్టు ఈ సంగతులు మాటలాడుచున్నాననియు మీరు గ్రహించెదరు. నన్ను పంపినవాడు నాకు తోడైయున్నాడు; ఆయన కిష్టమైన కార్యము నేనెల్లప్పుడును చేయుదును. గనుక ఆయన నన్ను ఒంటరిగా విడిచిపెట్టలేదని చెప్పెను.**

## క్రీస్తునందు తన "మార్గములను" గూర్చి పౌలు మాట్లాడెను.

- క్రీస్తు నందు నా మార్గములు — "ఇందు నిమిత్తము ప్రభువునందు నాకు ప్రియుడును నమ్మకమైన నా కుమారుడునగు తిమోతిని మీ యొద్దకు పంపియున్నాను. అతడు క్రీస్తునందు నేను నడుచుకొను విధమును, అనగా ప్రతి స్థలములోను ప్రతి సంఘములోను నేను బోధించు విధమును, మీకు జ్ఞాపకము చేయును" (1కొరింథీ 4:17).
- క్రీస్తు నందు నా మాటలు —"కావున ఇట్టి సంగతులకు చాలిన వాడెవడు? మేము దేవుని వాక్యమును కలిపిచెరిపెడు అనేకులవలె ఉండక, నిష్కాపట్యము గలవారమును దేవుని వలన నియమింపబడిన వారమునై యుండి, క్రీస్తు నందు దేవుని యెదుట బోధించుచున్నాము" (2 కొరింథీ 2:17); "ఈ సాక్ష్యమిచ్చుటకై నేను ప్రకటించువాడనుగాను, అపోస్తలుడనుగాను, విశ్వాస సత్యముల విషయములో అన్యజనులకు బోధకుడనుగాను నియమింపబడితిని. నేను సత్యమే చెప్పుచున్నాను, అబద్ధమాడుట లేదు" (1తిమోతి 2:7).
- క్రీస్తు నందు నా బంధకములు — "ఏలాగనగా, నా బంధకములు క్రీస్తు నిమిత్తమే కలిగినవని ప్రేతోర్యమను సేనలోని వారికందరికిని తక్కినవారి కందరికిని స్పష్టమాయెను" (ఫిలిప్పీ 1:13); "క్రీస్తుయేసు నందు నా తోడి ఖైదీయైన ఎపఫ్రా, నా జతపనివారైన మార్కు, అరిస్తార్కు, దేమా, లూకా వందనములు చెప్పుచున్నారు" (ఫిలేమోను 1:23).
- క్రీస్తు నందు నా ధైర్యము — యుక్తమైన దానిని గూర్చి నీ కాజ్ఞాపించుటకు క్రీస్తు యేసునందు బహు ధైర్యము కలిగియున్నను (ఫిలేమోను 1:8).

ఇవియు మరియు అనేక ఇతర లేఖనముల ద్వారా, పౌలు క్రీస్తునందుండుటను

గూర్చి ఒక లోతైన గ్రహింపును కలిగియున్నాడని మరియు అతడు క్రీస్తుతో కలిగియున్న ఐక్యతలో నుండి తాను చేస్తున్న ప్రతీ క్రియ బయటకు ప్రవహిస్తున్నదనే గ్రహింపు కలిగియున్నట్లు మనం చూడగలం.

1 పేతురు 3:16-17

**నిర్మలమైన మనస్సాక్షి కలిగినవారై మీరు దేని విషయమై దుర్మార్గులని దూషింపబడుదురో దాని విషయమై క్రీస్తునందున్న మీ సత్ప్రవర్తన మీద అపనిందవేయువారు సిగ్గుపడుదురు.**

మనము క్రీస్తునందు 'ఆరోగ్యదాయకమైన సంభాషణ' చేయుటను కొనసాగించాలి.

1 కొరింథీ 8:6

**ఆకాశమందైనను, భూమిమీదనైనను దేవతలనబడినవి యున్నను మనకు ఒక్కడే దేవుడున్నాడు. ఆయన తండ్రి. ఆయన నుండి సమస్తమును కలిగెను; ఆయన నిమిత్తము మనమున్నాము. మరియు మనకు ప్రభువు ఒక్కడే. ఆయన యేసుక్రీస్తు, ఆయన ద్వారా సమస్తమును కలిగెను; మనము ఆయన ద్వారా కలిగిన వారము.**

మనమేమై యున్నను అదంతా ఆయనను బట్టియే.

## 11.2. ఆయన యందు వేరుపారిన వారై యుండుడి:

కొలస్సీ 2:7

**(యామ్ప్లిఫైడ్ బైబిల్) - బహుబలముగా వేరుపారినవారై (మీలోనున్న సమస్తము) మరియు (ఆయనయందు, జతపరచబడి మరియు స్థాపించబడ్డారు) లోతుగా నాటబడితిరి.**

వేరుపారి రిజు (గ్రీకు) = వేరుపారుట (దృశ్యరూపకముగా స్థిరపరచబడుట)

మీ జీవితము యొక్క వేరులు ఆయన యందు బలముగా నాటబడవలెను. మీ వేరులు యేసుక్రీస్తను వ్యక్తిలోనికి లోతుగా వెళ్ళనివ్వండి-ఒక శాఖ, పరిచర్య, దర్శనం, ఒక రకమైన బోధయందు కాక యేసుక్రీస్తు అను వ్యక్తిలోనికి మీ వేరులను వెళ్ళనివ్వండి.

## 11.3. ఆయన యందు యింటివలె కట్టబడుడి:

కొలస్సీ 2:6-7

**(యామ్ప్లిఫైడ్ బైబిల్) ...నిత్యము ఆయన యందు కట్టబడుచు...**



కట్టబడుట ఇపోయికోడోమియో(గ్రీకు) = ఒక దానిపై కట్టబడుట (అలంకార

**క్రీస్తునందు ఆత్మీయ ఎదుగుదల యొక్క వివిధ స్థాయిలను మనం చూద్దాం:**

- ఆత్మీయ జననం – "క్రీస్తునందు మీకు ఉపదేశకులు పదివేల మంది యున్నను తండ్రులు అనేకులు లేరు. క్రీస్తుయేసు నందు సువార్త ద్వారా నేను మిమ్మును కంటిని" (1 కొరింథీ 4:15).
- క్రీస్తునందు పసిబిడ్డలు – "సహోదరులారా, ఆత్మసంబంధులైన మనుష్యులతో మాటలాడినట్లు నేను మీతో మాటలాడలేకపోతిని. శరీర సంబంధులైన మనుష్యులే అనియు, క్రీస్తునందు పసిబిడ్డలే అనియు, మీతో మాటలాడ వలసి వచ్చెను" (1కొరింథీ 3:1).
- క్రీస్తునందు సంపూర్ణులు – "ప్రతి మనుష్యుని క్రీస్తునందు సంపూర్ణునిగా చేసి ఆయన యెదుట నిలువబెట్టవలెనని, సమస్త విధములైన జ్ఞానముతో మేము ప్రతి మనుష్యునికి బుద్ధి చెప్పుచు, ప్రతి మనుష్యునికి బోధించుచు, ఆయనను ప్రకటించు చున్నాము" (కొలస్సీ 1:28).

ఎఫెసీ 4:11-12 (యామ్‌ప్లిఫైడ్ బైబిల్)

**...మనము నిజముగా సంపూర్ణ పురుషుల మగు (ఆ స్థాయిని చేరు) వరకు (క్రీస్తుకు కలిగిన తన సొంత సంపూర్ణతకు ఏ మాత్రము తక్కువ కాని సంపూర్ణత కలిగి సంపూర్ణ పురుషుల మగు వరకు)...**

ఎఫెసీ 4:15-16 (యామ్‌ప్లిఫైడ్ బైబిల్)

**...శిరస్సయి యున్న, ఆయనలో ఇమిడియున్న అన్ని మార్గముల యందు మరియు అన్ని విషయములలో ఎదుగుదము...**

## 11.4. ఆయన యందు నిలిచి యుండుడి:

యోహాను 15:1-8

**నేను నిజమైన ద్రాక్షావల్లిని, నా తండ్రి వ్యవసాయకుడు, నాలో ఫలింపని ప్రతి తీగెను ఆయన తీసి పారవేయును; ఫలించు ప్రతి తీగె మరి ఎక్కువగా ఫలింపవలెనని దానిలోని పనికిరాని తీగెలను తీసివేయును. నేను మీతో చెప్పిన మాటను బట్టి మీ రిప్పుడు పవిత్రులై యున్నారు. నాయందు నిలిచియుండుడి, మీ యందు నేనును నిలిచి యుందును. తీగె ద్రాక్షావల్లిలో నిలిచియుంటేనే గాని తనంతట తానే యేలాగు ఫలింపదో, ఆలాగే నాయందు నిలిచియుంటేనే కాని మీరును ఫలింపరు. ద్రాక్షవల్లిని నేను, తీగెలు మీరు. ఎవడు నాయందు నిలిచియుండునో నేను ఎవనియందు నిలిచియుందునో వాడు బహుగా ఫలించును; నాకు**

**వేరుగా ఉండి మీరేమియు చేయలేరు. ఎవడైనను నాయందు నిలిచియుండని యెడల వాడు తీగెవలె బయట పారవేయబడి ఎండిపోవును; మనుష్యులు అట్టి వాటిని పోగుచేసి అగ్నిలో పారవేతురు, అవి కాలిపోవును. నాయందు మీరును మీ యందు నా మాటలును నిలిచియుండిన యెడల మీకేది యిష్టమో అడుగుడి, అది మీకు అనుగ్రహింపబడును. మీరు బహుగా ఫలించుట వలన నా తండ్రి మహిమ పరచబడును; ఇందువలన మీరు నా శిష్యులగుదురు.**

పరచబడును; ఇందువలన మీరు నా శిష్యులగుదురు.

నిలిచియుండు మెనో (గ్రీకు) = ఓ ప్రాథమిక క్రియ; (ఇవ్వబడిన స్థలం, స్థానం, సంబంధము లేక నిరీక్షణ యందు) కొనసాగుమని, నివసించమని, సహించమని, హాజరై యుండమని, నిలిచిపొమ్మని, నిలువబడమని, వేచియుండమని మరియు ఇంకా అలా చెప్పుట.

1 యోహాను 2:28

**కాబట్టి చిన్న పిల్లలారా, ఆయన ప్రత్యక్షమగునప్పుడు ఆయన రాకడయందు మనము ఆయన యెదుట సిగ్గుపడక ధైర్యము కలిగియుండునట్లు మీరాయన యందు నిలిచియుండుడి.**

1 యోహాను 4:13

**దీనివలన మనము ఆయన యందు నిలిచియున్నామనియు ఆయన మనయందున్నాడనియు తెలిసికొనుచున్నాము; ఏలయనగా ఆయన మనకు తన ఆత్మలో పాలు దయచేసి యున్నాడు.**

1 యోహాను 4:15

**యేసు దేవుని కుమారుడని యెవడు ఒప్పుకొనునో, వానిలో దేవుడు నిలిచియున్నాడు, వాడు దేవుని యందున్నాడు.**

### 11.4.1. మనమాయన యందు నిలిచియున్నప్పుడు, ప్రవర్తనకు సంబంధించిన ప్రత్యేకమైన గుణలక్షణాలు ప్రత్యక్షపరచబడతాయి:

ఎ) మనము క్రీస్తు యొక్క మనస్సును ధరించుకుంటాము– "క్రీస్తుయేసుకు కలిగిన ఈ మనస్సును మీరును కలిగియుండుడి" (ఫిలిప్పీ 2:5).

బి) మనము ప్రతి విషయము నందు కృతజ్ఞతా స్తుతులు చెల్లిస్తాము – "ప్రతి విషయము నందును కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి. ఈలాగు చేయుట యేసుక్రీస్తు

నందు మీ విషయములో దేవుని చిత్తము" (1 థెస్స 5:18).

సి) మనము ఆత్మచే బోధించబడతాము– "అయితే ఆయన వలన మీరు పొందిన అభిషేకము మీలో నిలుచుచున్నది గనుక ఎవడును మీకు బోధింపనక్కరలేదు; ఆయన ఇచ్చిన అభిషేకము సత్యమే గాని అబద్ధము కాదు; అది అన్నిటిని గూర్చి మీకు బోధించుచున్న ప్రకారముగాను, ఆయన మీకు బోధించిన ప్రకారముగాను, ఆయనలో మీరు నిలుచుచున్నారు" (1 యోహాను 2:27).

డి) మనము విధేయత యందు నడుచుకుంటాము– "ఆయన ఆజ్ఞలను గైకొనువాడు ఆయన యందు నిలిచియుండును, ఆయన వానియందు నిలిచియుండును; ఆయన మనయందు నిలిచియున్నాడని ఆయన మనకనుగ్రహించిన ఆత్మ మూలముగా తెలిసికొనుచున్నాము" (1 యోహాను 3:24).

ఇ) మనము పరిశుద్ధత యందు నడుచుకుంటాము– "పాపములను తీసివేయుటకై ఆయన ప్రత్యక్షమాయెనని మీకు తెలియును: ఆయన యందు పాపమేమియు లేదు. ఆయన యందు నిలిచియుండు వాడెవడును పాపము చేయడు; పాపము చేయువాడెవడును ఆయనను చూడలేదు, ఎరుగను లేదు" (1యోహాను 3:5,6)

## 11.5. ఆయన యందు మీరు కలిగియున్న ప్రతి శ్రేష్ఠమైన వరమును గుర్తించండి:

ఫిలేమోను 1:4-6

**...క్రీస్తును బట్టి మీ యందున్న ప్రతి శ్రేష్ఠమైన వరము విషయమై నీవు అనుభవ పూర్వకముగా ఎరుగుట వలన ఇతరులు నీ విశ్వాసము నందు పాలివారగుట అనునది కార్యకారి కావలయునని వేడుకొనుచున్నాను.**

**<u>అన్వయించుకొనుట:</u>**

1. క్రీస్తును బట్టి మీ యందున్న ప్రతి శ్రేష్ఠమైన దానిని గుర్తించుము
2. మీ హక్కులను గుర్తెరిగి మీ స్థితి యందు నిలిచియుండుము.

## క్రీస్తు నందు నా స్వంత రూపం

(క్రీస్తు నందు మీరెవరో వ్రాయండి)

# నిన్ను ప్రేమించే దేవునిని నీవు యెరుగుదువా ?

సుమారు 2,000 సంవత్సరాల క్రితం దేవుడు మనిషిగా ఈ లోకానికి వచ్చాడు, ఆయన పేరు యేసు. ఆయన పాపములేని ఓ పరిపూర్ణ జీవితాన్ని జీవించాడు. యేసు శరీరమందున్న దేవుడుగా ఉన్నందున, ఆయన చేసిన సమస్తము మరియు చెప్పినవన్నీ మనకు దేవునిని కనుపరిచాయి. ఆయన మాట్లాడిన మాటలన్నీ దేవుని మాటలే. ఆయన చేసినవన్నీ దేవుని క్రియలే. యేసు భూమిపై ఎన్నో అద్భుతాలు చేసాడు. ఆయన రోగగ్రస్తులను మరియు బాధపడుచుండిన వారిని స్వస్థపరిచెను. గ్రుడ్డివారి కన్నులను తెరిచెను, చెవిటి వారిని స్వస్థపరిచెను, కుంటి వారిని నడిపించెను మరియు ప్రతి విధమైన రోగాన్ని, వ్యాధిని నయము చేసెను.

**ఈ క్రియలన్నీ దేవుడు – ప్రజలు క్షేమంగా, స్వస్థతతో, ఆరోగ్యకరంగా మరియు సంతోషముగా ఉండాలని కోరుకునే దేవుడని మనకు తెలియజేయుచున్నది.**

అయితే దేవుడు మనిషిగా మారి ఎందుకు ఈ లోకంలో అడుగుపెట్టెను? యేసు ఎందుకు వచ్చెను?

మనమందరము పాపము చేసాము మరియు మనల్ని సృష్టించిన దేవుని యెదుట అంగీకరింపబడని క్రియలను చేసాము. పాపము దాని ప్రతిఫలాన్ని కలిగియుంది. పాపము అనునది దేవునికి మనకు మధ్య అడ్డుగా నున్న మరియు దాటలేనటు వంటి పెద్ద గోడలాంటిది. పాపము మనల్ని దేవుని నుండి వేరు చేస్తుంది. మనల్ని సృష్టించిన దేవునిని తెలుసుకొనకుండ మరియు ఆయనతో ఒక అర్థవంతమైన సంబంధము కలిగియుండకుండ పాపము అడ్డుపడుతుంది. కాబట్టి మనలో చాలామంది ఈ శూన్యతను ఇతర వాటితో నింప ప్రయత్నిస్తారు.

మన పాపముల యొక్క వేరొక పరిణామం–దేవుని నుండి నిత్య ఎడబాటు. దేవుని న్యాయస్థానంలో పాపానికి శిక్ష మరణం. మరణం దేవుని నుండి నిత్య ఎడబాటుకు గురిచేసి నరకములోనికి కొనిపోవును.

కాని, మనము పాపము నుండి విడుదల పొంది దేవుని కొరకు సమకూర్చ బడగలము. “ఏలయనగా పాపము వలన వచ్చు జీతము మరణము, అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తుయేసు నందు నిత్యజీవము” (రోమా 6:23) అని బైబిల్ చెప్పుచున్నది. యేసు సిలువపై మరణించినప్పుడు ఆయన సర్వలోకము యొక్క పాపము కొరకు వెల చెల్లించెను. అంతట, మూడు రోజుల తరువాత ఆయన తిరిగి లేచెను. అనేకులకు తన్నుతాను కనపరచుకొని అటు తరువాత పరలోకానికి వెళ్ళెను.

దేవుడు ప్రేమ కనికరములు గల్ల దేవుడు. ఏ ఒక్క వ్యక్తి నరకానికి వెళ్ళి

నశించిపోవాలని ఆయన కోరుకొనడు. అందుకే ఆయన వచ్చి పాపము నుండి మరియు దాని నిరంతర పరిణామముల నుండి సమస్త మానవాళి విడుదల నొందే మార్గాన్ని అనుగ్రహించాడు. ఆయన పాపులను రక్షించుటకు వచ్చెను – పాపము నుండి మరియు మరణము నుండి మనవంటి వారిని కాపాడుటకై వచ్చెను.

ఈ ఉచిత పాపక్షమాపణ పొందుకొనుటకై, ప్రభువైన యేసుక్రీస్తు సిలువపై చేసిన దానిని అంగీకరించి హృదయపూర్వకంగా ఆయన యందు నమ్మికయుంచ వలెనని బైబిల్ మనకు చెప్పుచున్నది.

"ఆయన యందు విశ్వాసముంచు వాడెవడో వాడు ఆయన నామము మూలముగా పాపక్షమాపణ పొందునని..." (అపో.కా. 10:43)

యేసుప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించిన యెడల, నీవు రక్షింపబడుదువు" (రోమా 10:9).

మీరు ప్రభువైన యేసుక్రీస్తు నందు విశ్వసించిన యెడల మీరు కూడా పాప క్షమాపణ నొంది శుద్ధులు కాగలరు.

ప్రభువైన యేసుక్రీస్తు సిలువపై చేసిన దానిని నమ్మి మరియు ఆయన యందు విశ్వాసముంచుటకు మీరు నిర్ణయము తీసుకొనుటకు సహకరించే ఓ సామాన్యమైన ప్రార్థన ఈ దిగువన ఇవ్వబడింది. మీ పాపక్షమాపణను మరియు శుద్ధీకరణను మీరు పొందుటకై యేసు ఏమి చేసెనో దానిని మీరు అంగీకరించి బయటకు తెలియజేయుటకు ఈ ప్రార్థన సహాయపడుతుంది. ఈ ప్రార్థన కేవలం సహకారము నిమిత్తమే. మీరు మీ స్వంత మాటలలో కూడా ప్రార్థించ వచ్చును.

*ప్రియ యేసుప్రభు, నీవు నా కొరకు సిలువపై చేసిన దానిని నేడు నేను గ్రహించాను. నేను క్షమించబడులాగున నీవు నా కొరకు మరణించి, నీ ప్రశస్తమైన రక్తాన్ని చిందించి మరియు నా పాప శిక్షకు వెల చెల్లించావు. నీయందు ఎవడు విశ్వసించునో వాడు తన పాపక్షమాపణ పొందునని బైబిల్ చెప్పుచున్నది.*

*సిలువపై మరణించి మరియు మరణము నుండి తిరిగి లేచుట ద్వారా నీవు నా కొరకు జరిగించిన దానిని నేడు నేను అంగీకరించుటకు మరియు నమ్ముటకు నేను నిర్ణయము తీసుకొనుచున్నాను. వేరొక ఏ మనిషి గాని లేక నా మంచిక్రియలు గాని నన్ను రక్షింపలేవని నేనెరుగుదును. నా పాపములకు క్షమాపణను నేను ఇంకే విధముగాను సంపాదించలేను.*

నీవు నా కొరకు మరణించావని, నా పాపముల కొరకు వెల చెల్లించావని, మరణము నుండి తిరిగి లేచావని నేడు నా హృదయమందు విశ్వసించుచున్నాను; మరియు నా నోటితో ఒప్పుకొనుచున్నాను, నీ యందలి విశ్వాసము ద్వారా పాపక్షమాపణను మరియు శుద్ధీకరణను నేను పొందుకొనుచున్నాను.

యేసు నీకు వందనాలు. నిన్ను మరింతగా తెలుసుకొనుటకు, నీకు నమ్మకముగా ఉండుటకు మరియు నిన్ను ప్రేమించుటకు నాకు సహాయము చేయుము. ఆమెన్.

# ఆల్ పీపుల్స్ చర్చ్ గురించి

బెంగుళూరు పట్టణానికి ఉప్పుగాను మరియు వెలుగుగాను ఉండాలని మరియు భారత దేశానికి మరియు ఇతర దేశాలకు దేవుని స్వరముగా ఉండాలనునది ఆల్ పీపుల్స్ చర్చ్ యొక్క దర్శనం.

ఇది మీకు మేమందిస్తున్న ఒక బహుమానం! ఇది ఉచితం!

ఈ పుస్తకాన్ని చదువుట ద్వారా మీరు ఆశీర్వదింపబడ్డారని మేము నమ్ముచున్నాము.

మీ వలె కొన్ని వేలమందికి ఈ పుస్తకాలు ఉచితముగా పంచబడ్డాయి. దేవుని వాక్యమును అనేకులతో పంచుకొనుటకు గాను, మీరు ఆర్థికంగా సహాయపడి మాతో భాగస్థులు కావలెనని ఆశించుచున్నాము. క్రమముగా మీరు ఇచ్చే ఆర్థిక సహకారము ఇతరులకు దేవుని వాక్యాన్ని అందజేయుటకు దోహదపడుతుంది. ప్రభువు మిమ్మును నడిపించిన ప్రకారము ఆల్ పీపుల్స్ చర్చ్‌తో భాగస్వాములు అవ్వండి. మీరు మీ ఆర్థిక సహాయాన్ని చెక్కు/డిమాండు డ్రాఫ్ట్/ మనియార్డరు ద్వారా "All Peoples Church, Bangalore" పేరుతో పంపగలరు.

మీరు మాకు లెటర్ వ్రాసేటప్పుడు ఇతర ప్రచురణలను కొరకు అడుగగలరు. మీ అభిప్రాయములు, ప్రార్థన అవసరతలతో పాటు ఈ పుస్తకం మీకు ఏలా సహాయపడిందో కూడా తెలియపరచండి. ఈ క్రింది చిరునామా ద్వారా మాతో సంప్రదించగలరు :


ALL PEOPLES CHURCH,
370, 11th Cross, 2nd Block,
R.T. Nagar, Bangalore-560 032
Karnataka, India.

Phone : 91-80 2354 4328
Email: contact@apcwo.org
Website: www.apcwo.org